27 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 60 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## దేశ సైనికుల సత్తాను చాటిన కార్గిల్

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 26:** భారత దేశ సైనికుల సత్తా ఏంటో పాకిస్తాన్ పై కార్గిల్ యుద్ధం విజయం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు అన్నారు. కార్గిల్ విజయ దివస్ సందర్భంగా శనివారం ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

## కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ

నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని



**న్యూఢిల్లీ, జూలై26(వెలుతురు):** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర

## అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్



**న్యూఢిల్లీ, జూలై26(వెలుతురు):** ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన



## వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి

- అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు
- ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్
- వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ, వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు జూలై 26:** ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్దిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

అంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్దిదారులకు 5 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు.

# సిద్ధాంత రాజకీయలు లేవు.. స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తాన్నాయ్

- తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
- సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
- జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సిఎం రేవంత్





**హైదరాబాద్,జూలై26( వెలుతురు):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే పృత్రేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే

## కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ నుంచి గల్లీ దాకా బిజెపిపై విమర్శలు చేయడం ఒక పరిభాషగా మారిపోయింది

48 సార్లు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లింది ప్రజల అవసరాల కోసం కాదు... సోనియా, రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ కోసం..

పాలన మీద, ప్రజల మీద నిజమైన విశ్వాసమును నాయకుడైతే తన ప్రదీప్ కోసం ఢిల్లీ పెద్దల ముందు మోకరిల్లరు...

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు...



**హైదరాబాద్ వెలుతురు జూలై 26:** కాంగ్రెస్ పార్టీకి "ఢిల్లీ నుంచి గల్లీ" దాకా భారతీయ జనతా పార్టీపై విమర్శలు చేయడం ఒక పరిభాషగా మారిపోయిందనీ, పార్టీ నాయకులు ఒకరిని మించి ఇంకొకరు మాట్లాడే ప్రయత్నంలో పీక్ లెవెల్‌కు చేరుకున్నారనీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతంగా 48 సార్లు ఢిల్లీకి వెళ్ళింది ప్రజల అవసరాల కోసం కాదని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోసమేనని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఘాటు విమర్శలు చేశారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర

## సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్

- రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్...



**హుస్నాబాద్ వెలుతురు జూలై 26:** సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్ లాంటిదని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.. కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీలకు మైనార్టీలకు అవకాశాలను ఇచ్చింది బలహీన వర్గాల ముఖ్యమంత్రి ప్రకటించిన బిజెపి కనీసం శాసనసభ పక్ష నాయకుని కూడా బీసీలకు ఇవ్వలేకపోయింది ఉన్న బలహీన వర్గాల అధ్యక్షుడు బండి సంజయ్ ని

## రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా

మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం

బీఆర్ఎస్ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,జూలై26( వెలుతురు):** తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తు న్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం



## నేతలకన్నా పార్టీయే సుప్రీం

- కాంగ్రెస్ బిసి పాలిటిక్స్ పేరుతో మోసం
- బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

- హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు

**పనాజి,జూలై24( వెలుతురు):** గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శు క్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఢ

### గోవా గవర్నర్‌గా అశోకగజపతి

అభినందనలు తెలిపిన చంద్రబాబు




# 30న నిసార్ రాకెట్ ప్రయోగం

- అమెరికాతో సంయుక్తంగా తయారీ
- క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం

**బెంగలూరు, జూలై26 (వెలుతురు):** భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. భారత్ లోని శ్రీహరికోట



(మొదటి పేజీ తరువాయి..)

## కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ

మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు– త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్లకు నివాళులు అర్పించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సదరని పట్టు–దలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు. 1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు– ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

## అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ

ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు– ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచ నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీనా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

## దేశ సైనికుల సత్తాను చాటిన కార్గిల్

ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల కార్గిల్ పార్కులోని అమరవీరుల స్తూపం వద్ద బిజెపి పార్టీ శ్రేణులు, మాజీ సైనికులతో కలిసి అమరవీరు లకు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 25 ఏళ్ల క్రితం పాకిస్తాన్ సైనికులతో దేశ సైనికులు విరోచితంగా పోరాడి కార్గిల్ విజయాన్ని సాధించి పెట్టారని అన్నారు. ఈ యుద్ధంలో ఎంతోమంది దేశ సైనికులు అమరులయ్యారని, వారి త్యాగం ఎన్నటికీ వృధా పోదని పేర్కొన్నారు. కుటుంబాలను సైతం లెక్కచేయకుండా దేశ రక్షణకు సైనికులు చేస్తున్న కృషి గర్వకారణమని అన్నారు. ఎప్పుడు శాంతిని కోరుకునే భారతదేశం ప్రపంచమంతా శాంతియుతంగా ఉండాలని ఆకాంక్షిస్తుందన్నారు. మన రక్షణ కోసం అమరులైన వీర సైనికులకు నివాళులర్పించడం ప్రభుత్వం ద్వారానో, లేదా పార్టీలు ద్వారానో కాకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు.. జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం. ఆకుల ప్రవీణ్..లాలా మున్నా, వేద వ్యాస్ జోగు రవి.దినేష్ మతోలియా. గండె కృష్ణ, గండే విజయ్ రాజేష్ .మాజీ సైనికులు, ఎన్.సి.సి క్యాడెట్లు పాల్గొన్నారు.

## సిద్ధాంత రాజకీయాలు లేవు..స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్

సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మేనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్శిటీలలో విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

## సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్

అకారణంగా తొలగించి.. వేరే వాళ్ళని నియమించారు ఇటీవల ఐదు శాసనమండలి ఖాళీలకు అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం జరిగేలా బడుగు బలహీన వర్గాలకు కేటాయించారు మా ప్రభుత్వం ఇటీవల ముగ్గురు మంత్రులను సామాజిక న్యాయం ద్వారా కేటాయించారు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కుడుగట్టిన బడుగు బలహీన వర్గాల వ్యతిరేకి రామచంద్ర రావు ను బిజెపి అధ్యక్షుని చేశారు ముందు మీరు మీ ఆలోచన విధానాన్ని మార్చుకోండి కిషన్ రెడ్డి గారు ముందు మీ మంత్రి పదవికి రాజీనామా చేసి అరవింద్ కి, ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్య లకు ఇవ్వండి వాళ్ళకి ఈ మంత్రి పదవి ఇచ్చి తర్వాత మమ్మల్ని ప్రశ్నించండి ఆనాడు మండల్ కమిషన్ ఎన్నే కమండల్ తీసుకొచ్చారు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే పాయల్ శంకర్ లాంటి వాళ్లు శాసనసభలో మద్దతు తెలిపితే వాళ్ల ఆటలు నడవకుండా అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారు బిజెపి చేస్తున్న కుట్రలను బలహీన వర్గాలు చూస్తూ ఊరుకోవు మేము అడుగుతున్న దానికి బీజేపీ జవాబు చెప్పాలి మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అంతర్గతంగా మేము అడుగుతాం బలహీన వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు హిందువులు , ముస్లింల పేరు మీద డైవర్షన్ లేకుండా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉన్న దానిని ఆమోదింపజేయాలి మీరు బిల్లు ఆమోదింపజేయగానే కోర్టు చెప్పిన విధంగా సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించడానికి బీజేపీ సహకరించాలి

## నితీశ్‌కు మద్దతు ఇచ్చి తప్పుచేశా: చిరాగ్ పాశ్వాన్

**పాట్నా,జూలై26( వెలుతురు):**

ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కు కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ నేత చిరాగ్ పాశ్వాన్ గట్టి షాక్ ఇచ్చారు. రాష్ట్రంలో నేరాలు అదుపు చేసే సామర్థ్యం లేని నితీశ్ సారథ్యంలోని ఎన్డీయే సర్కార్‌కు మద్దతిచ్చినందుకు చింతిస్తున్నానని అన్నారు. బీహార్‌లో హోం గార్డ్ రిక్రూట్‌మెంట్‌కు హాజరైన 26 ఏళ్ల మహిళ స్పృహ తప్పిపోవడం, అంబులెన్స్‌లోనే ఆమెపై అత్యాచారం జరిగిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించిన నేపథ్యంలో పాశ్వాన్ తాజా వ్యాఖ్యలు చేశారు. హత్యలు, అపహరణలు, దొంగతనాలు, అత్యాచారాలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పాశ్వాన్ విమర్శించారు. ఇలాంటి వారికి మద్దతు ఇస్తున్నందుకు బాధపడుతున్నానని అన్నారు.

## వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నాకూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు.

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుక, చెల్లింపులు, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు, సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం శాసనసభ్యులను భాగస్వామ్యం చేసి ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్–ఛార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం నాడు వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్. టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు.

వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు.

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఆర్ %డ% ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్ధిదారులను గుర్తించి 863 ప్లాట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలికసదుపాయాల కల్పన పూర్తికావాలని ఆదేశించారు. అలాగే వెటర్నరీ హాస్పిటల్, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించాలని, మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

రూ. 4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని సూచించారు.

భద్రకాళి ఆలయ మాడవీధులతోపాటు కళ్యాణ మండపం, పూజారి నివాసం , విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తానే స్వయంగా వస్తానని చెప్పారు. రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జి తో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తిచేయాలన్నారు. భద్రకాళి చెరువు ప్రాంతంలో ఇంతవరకు 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించామని, 2.06 కోట్ల రూపాయిల మట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు. ఈ వర్షాకాలం పూర్తయిన వెంటనే ఈ చెరువు మట్టిని తరలించాలని మంత్రి సూచించారు. ఆలయంలో యంత్రాల సాయంతో భోజన తయారీ కార్యక్రమాన్ని చేపడతామని దీనికి తగ్గట్టుగా నిర్మాణాలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. హాస్టల్ లో విద్యార్థులకు, హాస్పిటల్ లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడడానికి మండలానికి సంబంధించిన ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.నాగరాజు, గండ్ర సత్యనారాయణ, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి వివిధ శాఖలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాటా మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ–ఆర్‌ది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ–ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబుతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తితో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల పై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మా పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

# టీచర్లపై బోధనేతర బాధ్యతలు

- పనికిరాని కార్యక్రమాలతో నెత్తిన భారం
- యూటీఎఫ్ ఆధ్వర్యంలో టీచర్ల నిరసన

**చిత్తూరు,జూలై26( వెలుతురు):**

రెండు నెలలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న క్యాడర్ స్ట్రెంత్ సమస్య వెంటనే పరిష్కరించి జీతాలు చెల్లించాలని చిత్తూరు డీఈఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిరసన తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు బోధనకంటే బోధనేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తున్నదన్నారు. ముఖ్యంగా యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణ తరగతులు పేరుతో అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసాయని తెలిపారు. ఇవి కాకుండా ప్రతిరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసరమంటూ యాప్లలో అప్లోడ్ చేయమంటున్నదని తెలిపారు. విద్యా కిట్లు పంపిణీ అప్లోడ్ చేయాలంటూ చేసిన ఒత్తిడి, ఇవికాక ఉపాధ్యాయులకు ఏ మాత్రం సంబంధంలేని 'పి 4' వంటి విషయాలు కూడా ఉపాధ్యాయులపై మోపుతున్నారని పేర్కొన్నారు. యాప్‌ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్లో అనేక సమాచారాలు పెట్టమంటున్నారన్నారు. క్రిందిస్థాయి అధికారుల ఒత్తిడి తట్టుకోలేకున్నారని పేర్కొన్నారు. బదిలీలు గడచి నెలరోజులు గడచినా ఇప్పటికీ వేలాదిమంది ఉపాధ్యాయులు రిలీవింగ్కు నోచుకోలేదని అన్నారు. వేలాది పాఠశాలలు సింగిల్ టీ–చర్ స్కూల్సుగానే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పేరుకు 5గురు టీచర్లు ఇచ్చినా పలు పాఠశాలల్లో ఇద్దరే పనిచేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులపై బోధనా భారం ఎక్కువగా ఉందని, మరోవైపు ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే స్వేచ్ఛ లేకుండా ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహించారు. ఆప్షనల్ సెలవులు, లోకల్ సెలవులు వినియోగించుకోవడంపై ఉన్నత అధికారుల ఆంక్షలు ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రతీ పని అర్ధంటూగా



గంటల్లో పూర్తి చేయాలనే అధికారులు, దాదాపు 25 వేలమంది ఉపాధ్యా యులు 2 నెలలుగా జీతాలు లేకున్నా పట్టించుకోకపోవడంపై ఉపాధ్యాయుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. బదిలీలు గడచి 45 రోజులు కావస్తున్నా బదిలీ ఉత్తర్వులలో చేసిన మార్పులపై ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి పొందకపోవడం, కేడర్ స్ట్రెం÷–రత్, పొజిషన్ ఐడిల సమస్య పరిష్కారం కాకపోవడం, ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని భావన సర్వత్ర నెలకొని ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టామని తెలిపారు. కాబట్టి తమ ఆందోళన గమనించి బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, ఉపాధ్యాయులకు 2 నెలలుగా చెల్లించవలసిన జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సోమశేఖర్ నాయుడు, ఎన్. మణిగండన్ తదితరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

టీడీపీ శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్, గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

## అభినందనలు తెలిపిన చంద్రబాబు

పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా ఇవాళ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఏ పదవి చేపట్టినా హుందాగా, ప్రజాస్వామ్యబద్ధంగా అశోక్ గజపతి రాజు వ్యవహరిస్తారని కొనియాడారు. గోవా గవర్నర్‌గా నూతన బాధ్యతలను కూడా అంతే అంకితభావంతో, నిష్పక్షపాతంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నా సీఎం చంద్రబాబు శు భాభినందనలు తెలిపారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. అశోక్‌గజపతిరాజుతో బాంబే హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణం చేయించారు. గోవా గవర్నర్ బంగ్లా దర్బార్ హాల్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, పలువురు ఏపీ మంత్రులు, అశోక్ కుటుంబంతో పాటు– ఆయన సన్నిహితులు, బంధువులు, పలువురు టీ–డీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజును గోవా సీఎం ప్రమోద్ సావంత్, మంత్రి లోకేష్ సత్కరించారు. అశోక్ గజపతిరాజుకి ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## 30న నిసార్ రాకెట్ ప్రయోగం

లాంచింగ్ సెంటర్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒకప్పుడు, 90లలో అమెరికన్లు ఈ రాకెట్ అభివృద్ధిని దెబ్బతీయాలని చూశారు, ఇప్పుడు అదే రాకెట్ ద్వారా నిసార్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడుతుంది. జూలై 30న ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి లాంచ్ చేయబడుతుంది. ఇస్రో చెబుతున్న దాని ప్రకారం.. నిసార్ ఉపగ్రహం 2392 కిలోల బరువు ఉంటుంది. 12 రోజుల వ్యవధిలో ఇది మొత్తం భూమిని అన్ని వాతావరణాలు, పగలు, రాత్రుల్ని స్కాన్ చేసి డేటా ఇస్తుంది. నిసార్ భూమి ఉపరితలంపై మార్పులను, మంచు పలకల కదలికలు, వృక్ష సంపద మార్పులు చేర్పులను గుర్తించగలదు. దీనిని జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 2 రాకెట్ ఉపయోగించి ప్రయోగిస్తారు. ఇది దేశీయంగా అభివృద్ధి చేసిన క్రయోజనిక్ ఇంజన్‌తో పనిచేసే రాకెట్. 90లలో ఈ సాంకేతికత భారత్‌కు రష్యా నుంచి అందకుండా అమెరికా అడ్డుకుంది. ఎక్కువ బరువు ఉండే, ఎర్త్ సింక్రోనస్ ఆర్బిట్‌లో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి భారీ రాకెట్లు– అవసరం అవుతాయి. ఇది క్రయోజెనిక్ టెక్నాలజీ ఉపయోగించుకుంటుంది. భారత్ సొంతంగా తన క్రయోజెనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేసుకునేందుకు 20 ఏళ్లు కష్టపడింది. అమెరికా తిరస్కారం భారత్‌ని మరింత సమర్థంగా పనిచేసేలా చేసింది. ఈ టెక్నాలజీ పొందకుండా భారత్‌పై ఆంక్షలు, ఒత్తిడిని కూడా ప్రయోగించింది. భారత శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి ఈ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం, ఈ నిసార్ శాటిలైట్‌ని జీఎస్ఎల్వీ మార్క్ –2 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. దీనికి స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్లను వాడుతున్నారు. చివరకు అమెరికా అహంకారాన్ని భారత్ సవాల్ చేసే ఈ టెక్నాలజీని సాధించింది. నిసార్ నాసా, ఇస్రో 50:50 శాతం భాగస్వామ్యంతో తయారవుతోంది. నిసార్ ప్రాజెక్ట్ కోసం భారత్ ఏకంగా రూ. 800 కోట్లు– ఖర్చు చేసింది.ఈ శాటిలైట్ భూమి, మంచు ఉపరితలాలను ప్రతి 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది. భారత్ ఎస్–బ్యాండ్ రాడార్‌ను అందించడమే కాకుండా, రాకెట్ లాంచింగ్, ప్రయోగ సేవలను కూడా అందిస్తోంది. నిసార్ నిర్మాణానికి దాదాపుగా 11 ఏళ్ల పట్టింది.

## నేతలకన్నా పార్టీయే సుప్రీం

**మహబూబ్ నగర్,జూలై26( వెలుతురు):**

బీజేపీలో ఎంత పెద్ద నాయకుడైన సరే పార్టీనే సుప్రీమని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు స్పష్టం చేశారు. పార్టీ ముందు అంతా ఒక్కటేనని అన్నారు. శనివారం రామచందర్ రావు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్సీగా నన్ను గెలిపించిన పాలమూరు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. పాలమూరు నుంచి ఇంకా వలసలు తగ్గలేదని.. పాలమూరు జిల్లా బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పట్టించుకోవాలని కోరారు. కాంగ్రెస్ కులగణన ఒక బూటకమని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెల్చి చెప్పారు. బీసీల పేరు చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు. దీనికి బిజెపి వ్యతిరేకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తిరగటమే సరిపోయిందని.. రాష్ట్రంలో పరిపాలనా అటకెక్కిందని దుయ్యబట్టారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేనే లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లా భవిష్యత్‌లో బీజేపీ అడ్డాగా మారుతోందని ధీమా వ్యక్తం చేశారు.

వెలుతురు

## భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

- హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత
- పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం
- కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం

**హైదరాబాద్,జూలై26( వెలుతురు):**




హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు– నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు– ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది. దీంతోపాటు– మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు– ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది. భారీగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం పోతంగల్ కుర్దు– నాగ్లూర్ శివారులోని పొలాలకు సుమారు 30 మంది రైతులు వరినాట్లు– వేయడానికి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తమ ఇళ్లకు వెళ్లేందుకు వారంతా ఆ ప్రాంతంలోని కాటేవాడి వాగును దాటు–తుండగా.. వరద ఉధృతి పెరగడంతో వారంతా చిక్కుకున్నారు. సుమారు మూడు గంటలపాటు– వరదలో నిరీక్షించారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత గుంపుగా వాగు దాటారు.

# జాతీయ మానవ హక్కుల కమిషన్

- జూలై 28, 29లలో హైదరాబాద్‌లో 'ప్రత్యేక బహిరంగ విచారణ' చేపట్టనున్న జాతీయ మానవ హక్కుల కమిషన్
- తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించనున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ
- రాష్ట్ర అధికారులు, ఫిర్యాదుదారులు సమక్షంలో వేగంగా న్యాయాన్ని అందించేందుకు విచారణ
- మానవ హక్కులపై అవగాహన కోసం రాష్ట్రంలోని సీనియర్ అధికారులతో సమావేశం కానున్న కమిషన్
- మానవ హక్కులకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల కార్యకర్తలు, ప్రతినిధులతో కూడా భేటీ కానున్న కమిషన్
- అనంతరం మీడియా సమావేశాన్ని నిర్వహించనున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ

**న్యూఢిల్లీ వెలుతురు 26 జులై, 2025:**

జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) 2025 జూలై 28, 29 తేదీల్లో తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించేందుకు హైదరాబాద్‌లో రెండు రోజులు పాటు ప్రత్యేక బహిరంగ విచారణ (ఓపెన్ హియరింగ్ అండ్ క్యాంప్ సెట్టింగ్) చేపట్టనుంది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్ జస్టిస్ శ్రీ వి. రామసుబ్రమణియన్.. సభ్యులు జస్టిస్ (డాక్టర్) విద్యుత్ రంజన్ సారంగి, శ్రీమతి విజయ భారతి సయాని ఉదయం 10 గంటల నుంచి జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల కేంద్రంలో (ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ) ఫిర్యాదుదారులు, సంబంధిత రాష్ట్ర అధికారుల సమక్షంలో కేసులను విచారించనున్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రధాన కార్యదర్శి శ్రీ భరత్ లాల్, డైరెక్టర్ జనరల్(దర్యాప్తు) శ్రీ ఆర్ పి మీనా, రిజిస్ట్రార్ (లా), శ్రీ జోగిందర్ సింగ్, ఇతర సీనియర్ అధికారులు దీనికి హాజరుకానున్నారు. విచారణ సందర్భంగా చేపట్టనున్న కేసుల్లో పోలీసుల అధికార దుర్వినియోగం, ప్రభుత్వం ఇచ్చే వివిధ సామాజిక సంక్షేమ పథకాల కింద ప్రయోజనాలను




తిరస్కరించడం, జైళ్లలో అక్రమాలు.. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన మానవ హక్కులను పరిరక్షించడంలో నిర్లక్ష్యం.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల హక్కులు.. ముఖ్యంగా గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, అక్రమ రవాణా వంటివి ఉన్నాయి. జూలై 29న రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో ఎన్‌హెచ్‌ఆర్‌సీ సమావేశం కానుంది. మానవ హక్కులకు సంబంధించిన వివిధ సమస్యలు, మానవ హక్కుల ఉల్లంఘన బాధితులకు త్వరితంగా న్యాయం అందించానికి ఉన్న ప్రాముఖ్యతపై వారికి అవగాహన కల్పించనుంది. సమాజంలోని వివిధ వర్గాల సంక్షేమం ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఇచ్చిన వివిధ సలహాలపై రాష్ట్ర ప్రభుత్వం, దాని అనుబంధ సంస్థలు తీసుకున్న క్రియాశీల చర్యలను కూడా కమిషన్ సమీక్షించనుంది. మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్రంలోని మానవ హక్కుల సమస్యల గురించి తెలుసుకునేందుకు పౌర సమాజ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల పరిరక్షక (హెచ్‌ఆర్‌డీ) ప్రతినిధులతో భేటీ కానుంది. ఈ ప్రత్యేక బహిరంగ విచారణ కార్యక్రమం ఫలితాలు, ఎన్?హెచ్‌ఆర్‌సీ తీసుకున్న చర్యలను విస్తృత స్థాయిలో తెలియజేసేందుకు మధ్యాహ్నం 3.30 గంటలకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన బాధితులకు అక్కడికక్కడే త్వరిత న్యాయం అందించేందుకు 2007 నుంచి ఎన్‌హెచ్‌ఆర్‌సీ వివిధ రాష్ట్రాల్లో ఎప్పటికప్పుడు ఇలాంటి ప్రత్యేక బహిరంగ విచారణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గత వారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చింది. గతంలో ఉత్తరప్రదేశ్, బీహార్, కర్ణాటక, గుజరాత్, అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, మణిపూర్, మధ్యప్రదేశ్, పంజాబ్, కేరళ, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, అండమాన్-నికోబార్, నాగాలాండ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్రలలో ఈ కార్యక్రమాలను నిర్వహించింది.



# నేను, పొన్నం కలిసి పనిచేస్తాం

- నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం
- ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాలు చేస్తా
- హుస్నాబాద్ లో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేస్తాం
- నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే ఏడాది అడ్మిషన్లు ప్రారంభయ్యేలా చేస్తాం
- సర్కార్ బడుల్లో చదవండి.... సైకిల్ ను బహుమతిగా ఇస్తా
- వచ్చే ఏడాది కూడా టెన్త్ విద్యార్థులకు సైకిళ్లు ఇస్తా
- ఈ సైకిల్ నరేంద్ర మోదీ గిఫ్ట్
- త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే పిల్లలకు 'మోదీ కిట్స్' అందిస్తా
- బాగా చదవండి... ఉన్నత ఆశయాలకు చేరుకోండి
- హుస్నాబాద్ లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్
- వందలాది మంది టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన బండి సంజయ్
- జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్లను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సంజయ్ పిలుపు
- కార్గిల్ దివస్ సందర్భంగా సైనికుల త్యాగాలను గుర్తు చేసుకున్న కేంద్ర మంత్రి




**హుస్నాబాద్ వెలుతురు జూలై 26:**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పనిచేస్తూ హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇద్దరం కలిసి హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలోనే నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్లాస్టిక్ ను నిర్మూలించడంలో భాగంగా హుస్నాబాద్ లో 'స్టీల్ బ్యాంక్' ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి సమాజానికి తనవంతుగా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టాలని కోరారు. మోదీ స్ఫూర్తితో తాను 'మోదీ గిఫ్ట్' పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తుండటం సంతోషంగా ఉందన్నరు. అతి త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ బ్యాగు, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ తో కలిపి 'మోదీ కిట్స్' ఇవ్వబోతున్నా. ప్రతి ఏరియాలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా చేస్తా. అందుకోసం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తా.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే టెన్త్ విద్యార్థులకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. "ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి"అని ఆఫర్ ఇచ్చారు. ఇకపై తాను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తానని ప్రకటించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే దానికి సిద్దిపేట జిల్లా



కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లే నిదర్శనమన్నారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో "మోదీ గిఫ్ట్" పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే వందలాది మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, స్థానిక ఆర్డీవో, డీఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా బండి సంజయ్ కుమార్ కు విద్యార్థులు, స్థానిక నాయకులు వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. పలువురు విద్యార్థులు బండి సంజయ్ కు ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలపడంతోపాటు రాఖీ కట్టారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగిస్తూ ఏమన్నారంటే....

ఈ సైకిల్ "మోదీ గిఫ్ట్". ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు ఏదో ఒక మంచి పని చేయాలంటూ ప్రధాని మోదీ సూచన చేసిన మేరకు, వారి స్ఫూర్తితోనే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. నాకు పిల్లలకు సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన రావడానికి కారణాలున్నాయి. నిర్మల్ జిల్లాలో ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఓ చెట్టుకింద కూలీలు కూర్చున్నరు. వాళ్ల దగ్గరకు పోతే 'రాజకీయ నాయకులు ఓట్ల కోసమే వస్తారు. ఆ తరువాత రారు"అని బదులిచ్చారు. నేను ఓట్ల కోసం రాలేదు... మీ సమస్యలు తెలుసుకునేదుకు ఇక్కడికి వచ్చాను"అని అనడంతో "మా సంగతి తరువాత అక్కడున్న పూరిగుడెసె చూడండి. అందులో ఒక పిచ్చోడు ఉన్నడు. ముసలామె ఉంది. వాళ్లు కష్టాల్లో ఉన్నారు"అని అక్కడున్న కూలీలు చెప్పడంతో ఆ గుడెసె వద్దకు పోయి ఆ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న. ఆ ఇంట్లో ఉన్న పిల్లవాడి పేరు రాంచరణ్. వాస్తవానికి అతను పిచ్చోడు కాదు. అతను స్కూల్ కు వెళ్లడానికి సైకిల్ లేదు. ఫ్రెండ్స్ అంతా స్కూల్ కు సైకిల్ మీద పోతున్నారట. సైకిలిస్తే స్కూల్ కు పోతానన్నడు. వెంటనే అతనికి సైకిల్ ఇప్పించిన. రెండు, మూడేళ్లు స్కూల్ కు వెళ్లిన రాంచరణ్ మళ్లీ ఈ మధ్యనే పరిస్థితి బాగోలేదని స్కూల్ మానేశారని విన్నా.. అందుకే వెంటనే మా నాయకులను పంపి వాళ్ల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని కోరిన. వాస్తవానికి రాంచరణ్ కు సైకిల్ ఇచ్చిన తరువాత అతని కళ్లల్లో ఆనందం చూసిన తరువాత ప్రభుత్వ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు ఇప్పించాలనే ఆలోచన వచ్చింది. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రతిపాదనతో ఆచరణ రూపంలో పెట్టిన. బాలికలను ఎంకరేజ్ చేస్తే ఏ స్తాయికి వెళతారో ఇక్కడున్న కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్పీలే నిదర్శనం. విద్యార్థులకు మొట్టమొదటి ఆస్తి సైకిల్. ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా. ఈ సందర్భంగా అందరికీ చెబుతున్నా. ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి. ఇకపై వచ్చే ఏడాది కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తా. నేను ఎంపీగా ఉన్నంత కాలం టెన్త్ చదువుకునే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే దానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లే నిదర్శనం. టీచర్ నుండి అనేక ఉద్యోగాలు చేస్తూ కలెక్టర్ గా ఎదిగిన హైమావతి పడిన కష్టం మనకు ఆదర్శం. కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఎంపికైన సిద్దిపేట అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. చదువుకోసం అంబేద్కర్ పడ్డ కష్టాలు, అవమానాలు అన్నీ ఇన్నీ కావు. వాటిని అధిగమిస్తూ ఏ స్థాయికి ఎదిగారు? తెలుసుకోండి. ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించి దేశ తలరాతను మార్చిన విషయాన్ని తెలుసుకోండి. వారి స్ఫూర్తితో ఎన్ని కష్టాలు, అవమానాలు ఎదురైనా వాటిని అధిగమిస్తూ బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలి. అట్లాగే ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు సమాజానికి సాయం చేయాలి.



విద్యా రంగ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. అందులో భాగంగా యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ తన నియోజకవర్గంలో ప్లాస్టిక్ ను నిషేధించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో 'స్టీల్ బ్యాంక్" ను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. మొన్న ఢిల్లీకి మంత్రి పొన్నం నా వద్దకు వచ్చి నవోదయ స్కూల్ ను మంజూరు చేయాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో నవోదయ స్కూల్ మంజూరు చేస్తాం. అట్లాగే ఇద్దరం కలిసి ఈ నియోజకవర్గంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తూ మమ్ముల్ని గెలిపించిన హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తా. అతి త్వరలో నర్సరీ నుండి 6వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇవ్వబోతున్నా. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా చేస్తా. అందుకోసం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తా. నేను ర్యాంకులకు వ్యతిరేకం. నేను కూడా పేదరికంలో పుట్టిన. శిశు మందిర్ లో చదువుకున్నా. సైకిల్ కొనే స్తోమత లేదు. కిరాయికి తీసుకుని సైకిల్ కొనేవాడిని. ఆ బాధ మీకు ఉండకూడదనే ఉద్దేశంతో వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు అందించిన సీఎస్సార్ ఫండ్స్ తో ఈ సైకిళ్లను కొని టెన్త్ చదువుకునే విద్యార్థులకు అందజేస్తున్నా. బాగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరుతున్నా.

ఈరోజు కార్గిల్ దివస్. కార్గిల్ అమరవీరుల త్యాగాలను కేంద్రం వృధా చేయలేదు. ఆనాడు వాజ్ పేయి, ఈనాడు నరేంద్రమోదీ పాకిస్తాన్ ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించారు. పెహల్గాం దాడుల అనంతరం అన్ని పార్టీల ఎంపీల బృందం అన్ని దేశాలకు వెళ్లి పాకిస్తాన్ కుట్రలను ప్రపంచానికి బట్టబయలు చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి.

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ఏమన్నారంటే.....

పిల్లలు తెల్ల పేపర్ లాంటి వాళ్లు. రాగద్వేషాలుండవ్. అట్లాంటి వాళ్లకు మనం ఏం నేర్పిస్తే అది నేర్చుకుంటారు. అట్లాంటి విద్యార్థులను ఉన్నత ఆశయాలు నెరవేర్చుకునే దిశగా తీర్చిదిద్దాలి. పెద్దలపట్ల గౌరవభావాన్ని పెంపొందించాలి. పాజిటివ్ మైండ్ తో మెలిగేలా చేయాలి. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎక్కువ ఆశలు పెట్టుకోవద్దు. వాళ్లు ఉన్నతంగా ఎదిగేందుకు, వాళ్లు ఏ రంగాన్ని ఎంచుకుంటే ఆ రంగంలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నా.

# సంపాదకీయం..

# భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ద వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్యలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్ధం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన దానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలిసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్‌ఓ, వీఆర్‌ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపిన ట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్‌ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.



( ఆధ్యాత్మిక చింతన )

## జూదంతో సర్వ నాశనం!


**తిరుమల,జూలై26( వెలుతురు):**
చెడు వ్యసనాలను, దురాచారాలను ఏ సందర్భంలోనూ ఎవరూ ప్రోత్సహించ కూడదు. జూదం, వేట, స్త్రీ, మద్యపానం, దేశదిమ్మరితనం, నిద్ర... ఈ వ్యసనాలు కలిగిన ప్రభువులు శీఘ్రంగా వినాశనం చెందుతారని చాణక్యుడి సూక్తి. నిజానికి ఏ వ్యసనమైనా మనిషికి మేలు చేయదు. మనిషిలోని చెడుగుణాలు ఎప్పుడూ అతడి పతనానికే దారితీస్తాయి. ఋగ్వేదంలో ఎన్నో సూక్తులు ఉన్నాయి. వాటిలో అక్షసూక్తం అని ఒకటుంది. దాంట్లో జూదగాణ్ని ఉద్దేశించి వేదం 'ఓ జూదరీ, నీకు విలువ ఉండదు... నీ జూదం కారణంగా నీ సంతానానికి గౌరవం ఉండదు. నీకు బంగారం కూడా ఇనుప వస్తువులా కనిపిస్తుంది. జూదం కారణంగా మొత్తం కుటుంబాన్ని నాశనం చేసుకున్న నిన్ను బంధువులు, స్నేహితులు... అందరూ సంతలో అమ్మకానికి పెట్టిన బక్కచిక్కిన ముసలి గుర్రంలాగా చూస్తూ నవ్వుకుంటారు తప్ప- ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు రారు. మానుకో ఆ వ్యసనాన్ని, కాపాడుకో కుటుంబాన్ని' అంటుంది. ఎంత మంచిమాట అది! మద్యపాన సేవనం ప్రమాదం, అనారోగ్య హేతువే కాదు సంఘంలో పరువు ప్రతిష్ఠలను సైతం అది దిగజారుస్తుంది. అందుకే 'మనసు స్వభావం చంచలత్వం. కేవలం అభ్యాసం ద్వారానే దాన్ని నియంత్రించగలం అని గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. నిత్యం బాహ్యవిషయాల వైపు పరుగులిడుతూ చెడు అలవాట్లకు బానిసైన మనసును సన్మార్గంలో పయనించేలా అభ్యాసం చేయాలి. మానసిక ప్రశాంతతను, బుద్ధిని, ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే దేన్నయినా సరే మనిషి విడిచిపెట్టాలి అన్నారు స్వామి వివేకానంద. ఇలా చేస్తేనే మనిషి మనిషిగా మంచివాడుగా నిలబడతాడు.

## డి కె శివకుమార్, సిద్దరామయ్యల మధ్య తీవ్ర విభేదాలు

**- ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ**

**- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

**న్యూఢిల్లీ,జూలై24( వెలుతురు):**
'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసు కుంటున్నాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ-సీఎంల ప్రత్యేక అధికారులు




పరస్పరం దాడి చేసుకున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ వర్గాల ప్రకారం.. సిద్ధరామయ్య వద్ద ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు- శివకుమార్ వద్ద పనిచేసే ప్రత్యేక అధికారి ఆంజనేయ ఆరోపించారు. షూతో కొట్టి పార్టీ నేతల ముందు తన గౌరవానికి భంగం కలిగించి నందువల్ల.. అతడిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా మోహన్‌కుమార్‌కు పలువురు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కోంగ్ల జమీర్ తెలిపారు. ఆంజనేయ తనతో దురుసుగా ప్రవర్తించినట్లు- సీఎం ప్రత్యేక అధికారి మోహన్‌కుమార్ ఆరోపించారు. ఆయనే తన ఛాంబర్‌లోకి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీ-వీ ఫుటేజీని కార్యాలయంలోని అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లు- తెలుస్తోంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను అడుగగా ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. అసలు ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక దీనిపై మాట్లాడతానని పేర్కొంటూ సమాధానం దాటవేశారు. అయితే పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో ఇరువురు అధికారుల మధ్య పలుమార్లు విభేదాలు తలెత్తినట్లు- పార్టీ వర్గాలు పేర్కొంటు-న్నాయి. రాష్ట్రంలో సీఎం మార్పు వార్తల వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## టూవీలరన్‌ను ఢీకొన్న ట్యాంకర్

**- తండ్రీ కూతుళ్ల దుర్మరణం**

**రంగరెడ్డి,జూలై24( వెలుతురు):**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టమ్మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాధేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డిజిపి ముందు పలువురు మావోల లొంగుబాటు

**విజయవాడ,జూలై24( వెలుతురు):**
పలువురు మావోయిస్టులు శనివారం ఉదయం ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయారు. వారి వివరాలను డీజీపీ మీడియాకు వివరించారు. లొంగిపోయిన వారిలో రామకృష్ణ, అరుణ ఉన్నారని పేర్కొన్నారు. ఏవోబీ పరిధిలో భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు- డీజీపీ తెలిపారు. ఏకే 47, హ్యాండ్ గ్రనేడ్లు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయన్నారు. మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం అందుకుని జాయింట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 21 మంది



ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు సభ్యులుగా పనిచేస్తున్నారని చెప్పారు. మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలోకి వచ్చి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు**



**హైదరాబాద్,జులై 26( వెలుతురు):**
సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బీఆర్ఎస్ నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. రాజేంద్ర నగర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కౌశిక్‌రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని రాజేంద్రనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు- రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు. సిఎంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో కౌశిక్‌రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. కొండాపూర్‌లోని కొల్లా లగ్జరీస్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసం ఉండగా, ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ కార్యకర్తలు తెలిపారు.

## ఆందోళనకరంగా ఎపి ఆర్థిక పరిస్థితి

**- కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో పోస్ట్**

**అమరావతి,జులై 26( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాలు లేకపోగా, శరవేగంగా అప్పులు పెరగటంపై జగన్ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా కాగ్ నివేదికను తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం మరింత అప్పుల్లో కూరుకుపోయింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే రాష్ట్రంపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది.. ఈ విషయాన్ని కాగ్ తన నివేదికలోనే స్పష్టం చేసింది.. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు.. రాష్ట్ర విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక, దీనికి తోడు రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్. ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది.. పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి.. కొన్ని శాఖల్లోనైతే అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు- కనిపించింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏ÷ు ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి.. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14శాతం మాత్రమే పెరిగింది.. అప్పులు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏకంగా 15.61శాం వేగంతో పెరిగాయని వైఎస్ జగన్ తెలిపారు.

## అగ్రికల్చర్ అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్ ను కలసిన డాక్టర్ సగరపు ప్రసాదరావు



**హైదరాబాద్, వెలుతురు జూలై 26 :** డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తెలంగాణ రాష్ట్ర ఆఫీసులో డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా తెలంగాణ జేఏసీ చైర్మన్ డాక్టర్ సగరపు ప్రసాదరావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను అభినందించారు. అనంతరం సగరపు ప్రసాదరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు సేవే ధ్యేయంగా ఉచిత కరెంటు, రైతు భరోసా రైతు బీమా సన్న వడ్లకు మద్దతు బోనస్ భూ భారత్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. రైతే రాజు అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు నిరంతరం ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండాలని, వారు ఏ సమస్య మీద అయినా ఆఫీస్ కి వస్తే తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా మర్యాదపూర్వంగా కలిసిన అధికారికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## భాక్స్ క్రికెట్ ప్రారంభం





**మేడిపల్లి వెలుతురు జూలై 26:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పి అండ్ టి కాలనీ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వెనకాల నూతన బాక్స్ క్రికెట్ ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి వారు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని నూరిపోసేందుకు ఆటలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని,క్రీడలు వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ముఖ్యంగా టెక్నాలజీ ఆధారిత జీవనశైలిలో యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచడం అభినందనీయం అన్నారు.భాక్స్ క్రికెట్ వంటి పోటీలతో వారి దేహపుష్టికి తోడు,మానసిక ఉల్లాసం కూడా కలుగుతుంని అన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్త కిషోర్ గౌడ్,మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్,పీర్జాదిగూడ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ లోని సమస్యలను గుర్తించి పరిష్కరించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్






**హైదరాబాద్ వెలుతురు జూలై 26:** హిమాయత్ నగర్ డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 14 లో ఉన్న ఆదర్శ బస్తి లో గత 45 సంవత్సరాల నుంచి వర్షాలు కారణంగా ఇబ్బంది పడుతున్న జనాలకు ఇటీవలే హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ వారి సమస్యలను గుర్తించి అక్కడ ఉన్న పైప్ లైన్లను పెద్దగా వేయించి వర్షపు నీరు సులభంగా నాలాలో వెళ్లేటట్టు చేయించారు గత మూడు నాలుగు రోజులుగా పడుతున్న వర్షానికి అక్కడ ఉన్న జనాలు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉన్నారా లేదా అని శనివారం రోజున వారు ఆ బస్తి లో పర్యటించి కనుక్కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్, జైస్వాల్, శ్రీహరి, అజహార్ ఫాసి, అఖిల్, అర్బాజ్, మరియు బస్తీ వాసులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**

**కూకట్ పల్లి 26 జులై వెలుతురు:**



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ మరణంతో ఆ నియోజకవర్గంలో రానున్న ఉప ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ నుంచి భారీ మెజారిటీ అందించి బి ఆర్ ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. శనివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఎర్రగడ్డ డివిజన్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సారధ్యంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వివరించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి చేసిందేమీ లేదని ఆనాడు కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని దీన్ని ప్రజలకు వివరించే బాధ్యత నాయకులు కార్యకర్తలు తీసుకుని ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.

## స్థానిక ఎన్నికలలో యాచారం మండలంలో బిజెపి జెండా ఎగరాలి

### రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ పాపారావు







**యాచారం వెలుతురు జూలై 26:**
యాచారం మండలం కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యశాల జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పాపారావు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మలేక పోతున్నారని ఇచ్చిన హామీలు నిలబెట్టకొక రోజుకొక మాట చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ ఆచూకీ లేకుండా పోయింది రాబోయే స్థానిక ఎన్నికలలో నరేంద్ర అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమలు ప్రజలలోకి తీసుకెళ్లి యాచారం మండలంలో జడ్పీటీసీ, ఎంపీపీ, గెలవడంతో పాటు ఎంపీటీసీ సర్పంచ్ లు ఎక్కువ స్థానాలు గెలవాలని అన్నారు ఇదే కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న రంగా రెడ్డి జిల్లా ఎన్నికల కన్వినర్ అందెల శ్రీరాములు యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు క్రమశిక్షణ కమిటీ సభ్యులు యాచారం మండలం ఎన్నికల ప్రభారీ బోసుపల్లి ప్రతాప్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, ఎన్నికల మండల కన్వినర్ మేకల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ అందరం సమిష్టిగా కష్టపడి ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేసి ఎక్కువ ఎంపీటీసీ, సర్పంచ్ లు గెలవాలని అన్నారు ఇట్టి కార్యక్రమం లో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ శ్రీధర్ రెడ్డి, నాగిని యాదయ్య, గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్, పగడాల శ్రీశైలం, మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, పాక్స్ డైరెక్టర్ కొండా మధుకర్ రెడ్డి, మాజి సర్పంచ్ లు ఆంబోజి జగదీష్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్ తో పాటు నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు. కార్యక్రమం అయిపోయిన తరువాత కార్గిల్ దివాస్ సందర్భంగా సైనికులకు నివాళులు అర్పించడం జరిగింది

## సుప్రజ హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న ఆదినారాయణ గౌడ్ ను పరామర్శిస్తున్న మేకపోతుల వెంకటరమణ, బాల్నె వెంకట మల్లయ్య

**హైదరాబాద్ వెలుతురు జూలై 26:**
సుప్రజ హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న ఆదినారాయణ గౌడ్ ను పరామర్శిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, జనగామ జిల్లా కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కుర్రెంల ఆదినారాయణ గౌడ్ ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారి పడగా రెండు కాళ్లు, చెయ్యి, నడుము విరిగి శాశ్వత వికలాంగుడయ్యాడు. యశ్వంతపూర్ గ్రామానికి చెందిన మరో గీత కార్మికుడు రామగోని అంజయ్య కు కాలు చేయి విరిగింది. వీరిని నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ లో జాయిన్ చేయగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ ఉచిత వైద్యం అందించారు. శాశ్వత వికలాంగులైన వీరికి ప్రభుత్వం వెంటనే 10 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇచ్చి



ఆ కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో వందలాదిమంది గీత కార్మికులు చెట్టుమీద నుండి పడి చనిపోవడం, వికలాంగులవడం జరుగుతుంది. రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా వృత్తిదారులు ఉంటే ఇప్పటివరకు ప్రమాద నివారణకు 20 వేల మందికి మాత్రమే కాటమయ్య రక్షణ కవచం ఇవ్వడం జరిగింది. వృత్తి చేసే వారందరికి ఇచ్చి ప్రమాదాలు నివారించాలని ప్రభుత్వానికి సూచించడం జరిగింది. అనంతరం యాదగిరిగుట్టలో జరిగిన కేజీకేఎస్ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ఈ మూడు సంవత్సరాల కాలంలో 82 మందికి ఉచిత వైద్యం అందించిన సుప్రజా హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ విజయ్ కుమార్ గౌడ్ ని మరియు సిబ్బందికి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరఫున అభినందించడం జరిగింది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోం..

**- పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది.**

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్...**

**కూకట్ పల్లి 26 జులై (వెలుతురు):**
కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం మూసాపేట్ లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని చెప్పుకునే కృష్ణారావు రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండవు. ఇటువంటి వ్యక్తి అయినా నువ్వు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో అభివృద్ధి జరగడంలేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటున్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ ఆగ్రహం వ్యక్తం



చేశారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 200 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారన్నారు. రూ 500 కే గ్యాస్ 25 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మహిళా సాధికారత దిశగా ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని బండి రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదంటూ నానాయాగి చేసే కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ ఆయన ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం అధికారులను బెదిరించడం ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప అతను నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని కృష్ణారావు పై ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు. రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్ ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుంది అన్నారు. బిఆర్ఎస్ హయంలోనే హౌసింగ్ బోర్డ్ స్థలాలను ప్రభుత్వ స్థలాలను చెరువులు కుంటలు ఆక్రమించి నాయకులు కార్యకర్తలు దోచుకుతిన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది నీ అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో టిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, పరస్పర సహాయక హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్ ను అధికారికంగా స్థాపించేందుకు తీర్మానం..

**హైదరాబాద్ వెలుతురు జూలై 26:**
తెలంగాణ గెజిటెడ్ అధికారులు సంఘం, హైదరాబాద్ జిల్లా శాఖ మరియు నగర సంయుక్త కార్యవర్గ సమావేశం శనివారం సాయంత్రం ఎస్. వి. భవన్ మసాబ్ ట్యాంక్ హైదరాబాద్ లో నిర్వహించారు, సమావేశంలో హైదరాబాద్ జిల్లా శాఖ సంఘం అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్, నగర శాఖ అధ్యక్షుడు జి. వెంకటేశ్వర్లు హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ నగర శాఖ కార్యదర్శి ఎస్. నిరంజన్ రెడ్డిలు ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ హజరై అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు, అనంతరం క్రింది అజెండా అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు.

1). తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా మరియు నగర శాఖ పరస్పర సహాయక హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్'ను అధికారికంగా స్థాపించేందుకు అవసరమైన చట్టపరమైన ప్రక్రియలను తక్షణం ప్రారంభించాలని ఈ సమావేశం తీర్మానించింది.

2) 2025 సంవత్సరానికి సభ్యత్వ నమోదును వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ప్రతి శాఖ కార్యాలయంలో సభ్యత్వ డ్రైవ్ ను ప్రారంభించాలని తీర్మానించబడింది.

3) హైదరాబాద్ కలెక్టరేట్ లేదా సమీప ప్రభుత్వ భవనంలో హైదరాబాద్ జిల్లా శాఖ మరియు నగర శాఖ సంఘం శాఖకు ఒక గది కేటాయించాల్సిందిగా అధికారులకు అధికారిక వినతి పత్రం పంపించాలని ఈ సమావేశం తీర్మానిస్తుంది.

4.) తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా శాఖ మరియు నగర శాఖకు 1000 గజాల స్థలం





శాశ్వత భవన నిర్మాణార్థం జిల్లా కలెక్టర్ లేదా ఇన్చార్జి మంత్రికి ప్రతినిధి బృందం ద్వారా వినతి ఇవ్వాలని తీర్మానించబడింది.

5) సభ్యుల యొక్క పెండింగ్ లో ఉన్న %ఛాఖీ% మరియు మెడికల్ బిల్లులు పరిష్కారానికి సంబంధిత శాఖలతో చర్చించి తక్షణ పరిష్కారం కోరాలని తీర్మానించబడింది.

6). సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వేతన సవరణ సంఘానికి సమర్పించాల్సిన ప్రతిపాదనలను సిద్ధం చేసి సమర్పించేందుకు ప్రత్యేక కమిటీని నియమించాలని తీర్మానించబడింది.

7. ప్రభుత్వ హామీ ప్రకారం ఉద్యోగుల ఆరోగ్య ట్రస్ట్ (EHS) పనితీరును సమీక్షించి లోపాల నివారణ కోసం అధికారులకు నివేదిక పంపించాలని తీర్మానించబడింది.

8) కాంట్రిబ్యూషన్ పెన్షన్ పథకంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

9) టీజీఓ హైదరాబాద్ జిల్లా మరియు టీజీఓ సిటీ బ్రాంచ్ ఉద్యోగులకు ప్రభుత్వం స్థలాలను కేటాయించాలని తీర్మానించారు

పై తీర్మానాలు కార్యవర్గ కమిటీ సభ్యులచే ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, టీజీఓ హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి ఆశన్న, కోశాధికారి శ్రీ ఎం.వి. రమణ, ఉపాధ్యక్షులు డా. ఎన్. సురేందర్, బి శ్రవణ్ కుమార్ గౌడ్, ఏ. రాజేందర్, ఎస్. ఎంజలా రెడ్డి, ఎన్. శ్రీనివాసులు, పి రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్సులు మహమ్మద్ గౌస్, వి శ్రీరామ్, డా. సునీత జోషి, డా. కె. రాజశేఖర్, జి ప్రభాకర్, డా. కె.విద్యాసాగర్, జి వెంకటరమణ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి. కుమార్, ప్రచార కార్యదర్శులు జి శ్రవణ్ కుమార్ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి డి. గోపాలకృష్ణ, సాంస్కృతిక కార్యదర్శి డా. కె. రమేష్, క్రిడల కార్యదర్శి డా. ఎం. సందీప్ కుమార్, కార్యవ సభ్యులు కె. రామాంజనేయులు, స్వప్నిల్, డా. ఎ. అమరవతి యాదవ్, విమానంద రెడ్డి, షేక్ చాంద్ పాషా, ఎస్. చంద్రశేఖర్ గౌడ్, బి జ్యోతి, టీజిఓ సిటీ బ్రాంచ్ అసోసియేట్ అధ్యక్షులు డా. బాబు బేరీ, పి. సబిత, ఉపాధ్యక్షులు కె. మహేష్ కుమార్, స్వరూప రాణి ఎం. లావణ్య కె.వినోద్ రెడ్డి సంయుక్త కార్యదర్శులు డా.యశోద ఎన్.వి. సైదులు, జె వెంకటయ్య, ఎస్. వెంకటేశ్వరు, బి. వెంకటేశ్వర్లు, అర్గనైజింగ్ కార్యదర్శులు ప్రభాకరి శ్రీవాస్తవ, ఎం.డి. సయీదుద్దీన్, సాంస్కృతిక కార్యదరులు వి. సమఃజ్యాలు వి పద్మలత ప్రధాన కార్యదర్శులు వి యాదగిరి, వెంకటేశ్వర క్రీడల కార్యదరి వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ దారులను ద్రోహం చేస్తే రేవంత్ ప్రభుత్వానికి పాపం తాకుతుంది

**- ఆగస్టు 1న మిర్యాలగూడలో పెన్షన్ దారుల జిల్లా మహాసభ.**

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.**



**నల్లగొండ వెలుతురు జూలై 26:**
తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే వికలాంగుల రూ 4000 ఉన్న పెన్షన్ రూ.6000 చేస్తామని, అలాగే వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 2016 నుండి 4000 పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారం పీఠం మీద కూర్చోగానే ఇచ్చిన హామీలను మరచిపోయి మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. నల్గొండ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ,VHPS మరియు అనుబంధ సంఘాల సమీక్షా సమావేశం డా.అంబేద్కర్ స్ఫూర్తి భవన్ లో మాసారం వెంకన్న మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ " పెన్షన్ దారుల సంక్షేమం పట్ల అధికార పక్షానికి , ప్రతి పక్షానికి అవగింజంత చిత్తశుద్ధి కూడా లేదని అన్నారు.అధికార కాంగ్రెస్ పక్షం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచడం లేదని, ప్రతిపక్షం పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని అడుగడం లేదని అన్నారు.ఇలాంటి సందర్భంలో యాభై లక్షల మందిగా ఉన్న వికలాంగులు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులు మరియు ఇతర పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టాడని అన్నారు.
ఈ పోరాటం ఉదృత రూపం దాల్చకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో పాటు నిస్సహాయక స్థితిలో ఉన్న పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాపం తాకుతుందని అన్నారు.దాని ఫలితం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉంటుందని అన్నారు. చేయూత పెన్షన్ పరిధిలో ఉన్న అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1 వ తేదీన మిర్యాల గూడ పట్టణంలో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల నల్లగొండ జిల్లా సన్నాహక సభను నిర్వహిస్తున్నామని , దీనికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ రాబోతున్నారని అన్నారు.కనుక జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని గ్రామాల నుండి పెన్షన్ దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి గారు MJF రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ MRPS నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలంమాదిగ MMS జిల్లా నాయకురాలు కురుపాటి కమలమ్మ మాదిగ VHPS జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ ఎమ్మార్పీఎస్ తిప్పర్తి మండల అధ్యక్షుడు ఊదరి నవీన్ విహెచ్పిఎస్ నాయకులు నక్కా అశోక్ మేడబోయిన నగేష్ కట్ట యాదయ్య గడ్డం ఉపేందర్ తుమ్మల లక్ష్మారెడ్డి మదన్ నాయక్ MSF నాయకులు బొజ్జ బన్నీ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య, ఉరుమడ్ల గ్రామానికి చెందిన జన్నపాల స్వామి ని ఉత్తమ డ్రైవర్ గా శాలువ కప్పి సన్మానించడం జరిగినది
**నల్లగొండ వెలుతురు జూలై 26:**

## రామన్నపేట మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 26**
గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల కారణంగా, పాత గోడలు, మట్టి గోడలు కూలిపోయే ప్రమాదం ఉంది. ఇలాంటి ఇళ్లలో నివసిస్తున్న వారు వెంటనే సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లి తాత్కాలికంగా,తలదాచుకోవాలి.కరెంట్ పోల్స్ ను పిల్లలు, పెద్దవాళ్ళు ఎవరూ తాకవద్దు.వాగులు, వంకలపై ఎవరూ వాహనాలు నడిపించకండి. అనవసరంగా బయటకు రావద్దు.మీ భద్రతే మాకు ప్రాధాన్యం.పోలీసులు జారీ చేస్తున్న సూచనలను తప్పనిసరిగా పాటించండి. మీ రామన్నపేట ఎస్సై డి. నాగరాజు.

## మానసిక వికలాంగులకి మెరుగైన సేవలు అందించాలి

**- సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత**



**రామన్నపేట వెలుతురు న్యూస్, జూలై 26**
మండల లీగల్ సర్వీస్ అథారిటీ రామన్నపేట ఆధ్వర్యంలో వెల్లంకి మండలంలోని టేకుల సోమారం లో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమం ను రామన్నపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ వికలాంగులకు కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు, వసతులు, వారికి అందించే సేవలు, సదుపాయాలపై ఆరా తీసి పరిశీలించి, వారికి నాణ్యతతో కూడిన భోజనం అందించాలని తెలిపారు. అనంతరం అక్కడ రిజిస్టర్లు, డాక్యుమెంట్లు పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. ఆశ్రమ ఇంచార్జ్ లు మీనాక్షి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ పోటీ.

**- రామన్నపేట మండల నాయకులు పోటీకి సిద్ధంగా ఉండాలి.**

**- డీస్పీ రాష్ట్ర నాయకులు నల్ల నరేందర్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 26**
మండలంలో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ మండల అధ్యక్షులు బండెల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు నల్ల నరేందర్ హాజరై తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన విధంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాల్లో మరియు గ్రామాల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్,వార్డ్ మెంబర్లు పోటీ చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ధర్మ సమాజ్ పార్టీ రామన్నపేట ప్రజలందరికీ వారి సమస్యలు తీర్చడానికి వారికి కావలిసిన విద్య వైద్యం, ఉపాధి కల్పించడానికి ఎల్లపుడు సిద్ధంగా ఉంటుందని,పార్టీ ఎజెండానే మొదటగా ప్రతి వ్యక్తికి ఉచితంగా విద్య ఉచితంగా వైద్యం మరియు ఉపాధి కల్పించడం అని,అన్ని అవకాశాలను యువతకు ఉపాధి కల్పిస్తామని,తెలియజేశారుపార్టీ కార్యకర్తలందరు రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయుటకు సిద్ధంగా ఉండాలని, భవిష్యత్ కార్యాచరణను వివరించారు. యువత ఎక్కువగా పోటీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండెల అశోక్, ప్రధాన కార్యదర్శి జినుక గోవర్ధన్, సీనియర్ నాయకులు గాదె రమేష్, ఉపాధ్యక్షులు మేడి మల్లేష్, శ్రీరాములు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ పట్టణంలోని పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**- డ్రైనేజీ లు, రోడ్లను పరిశీలించారు..**

**హుస్నాబాద్ వెలుతురు జూలై 26:**
హుస్నాబాద్ పట్టణంలోని పలు విధుల గుండా నడుచుకుంటూ పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్, డ్రైనేజీ లు, రోడ్లను పరిశీలించారు.. గోదంగడ్డ నుండి రెడ్డి కాలనీ వెళ్ళే రోడ్లను పరిశీలించారు..రోడ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు 4 వ వార్డులోని పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ములుగురి పద్మ %c% 2 వ వార్డులో జాల రాజు కి చెందిన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్దిదారులకు పనులు జరుగుతున్న వారిగా బిల్లులు క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు ఇందిరమ్మ ఇళ్లు కు ఇసుక కొరత ఉందని మంత్రి దృష్టికి తీసుకురావడంతో వెంటనే అధికారులతో మాట్లాడారు.. వారి సమస్య పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు.. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేసిన లబ్దిదారులు తమ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరపాలని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతుంది ఇందిరమ్మ లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి ఇళ్ల నిర్మాణాలు బేస్మెంట్ పూర్తయ్యాయి.. వారికి వెంటనే లక్ష రూపాయల కూడా త్వరగా పడుతున్నాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి ఇసుక కు ఇబ్బందులు లేకుండా రెవెన్యూ ,పోలీసులు సమన్వయం చేసుకోవాలి మహిళా సంఘాల నుండి లక్ష రూపాయలు వరకు రుణం తీసుకోవచ్చు.. ఇళ్ల నిర్మాణం వెంటవెంటనే పూర్తి చేయాలి





# రామన్నపేట బిజెపి మండల కార్యశాల నిర్వహణ కార్యక్రమం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 26**
భారతీయ జనతా పార్టీ రామన్నపేట మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన, రామన్నపేట పట్టణంలో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల ప్రభారి దోసూరు వీరారెడ్డి విచ్చేసినారు. వీరు మాట్లాడుతూ జరగబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీని ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, చెప్పడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇస్తూ, ప్రజలని మోసం చేస్తూ, పబ్బం గడుపుతున్నది. గ్రామాలలో చూసినట్లయితే ఎక్కడ కూడా రుణ మాఫీ గాని, రైతుబంధు గాని పూర్తిగా అమలు చేయకపోవడమే గాక, మేము పూర్తిగా అమలు చేసిన అని చెప్పేసి, కాంగ్రెస్ గవర్నమెంట్ చెప్పుకు తిరుగుతుంది. అలాగే బీసీలకు ఇస్తా అన్న 42% రిజర్వేషన్లు బీసీలకు అన్యాయం చేయడమే తప్ప అది కచ్చితంగా అమలు చేసే చిత్తశుద్ధి కాంగ్రెస్ గవర్నమెంట్ కి లేదు. నిజంగా బీసీలకు రిజర్వేషన్ కనిపించాలి. అనుకుంటే 42% ఏదైతే ఇస్తా అన్నారు. రిజర్వేషన్ అది ఓన్లీ బీసీలకు మాత్రమే ఇవ్వాలి. కానీ అందులో ముస్లింలను కూడా 10% కలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా మోసం చేస్తుంది. అలాగే అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తూ జనాలని మోసం చేస్తుంది. అని చెప్పడం జరిగింది. అలాగే దేశంలో ఇచ్చిన హామీలను మొత్తం నెరవేరుస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉంది. అంటే అది ఒక బిజెపి ప్రభుత్వం మాత్రమే సంక్షేమ పథకాలలో గాని పేద ప్రజలకు అందించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధితోటి పని చేస్తుంది. గ్రామాలలో ప్రతి ఒక్కటి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తున్న నిధులతోటే నడుస్తున్నాయి. చెప్పడం జరిగింది. రాబోయే రోజులలో కాంగ్రెస్ చేస్తున్న మోసాలని ప్రతి గడపగడపకి తిరుగుతూ ప్రజలకు వివరిస్తామని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వారి మీద పోరాటం సాగిస్తామని చెప్పడం జరిగింది. మండల కేంద్రాలలో ధర్నాలు కూడా నిర్వహించడం జరుగుతుంది. రామన్నపేట మండలంలో ఉన్నటువంటి 15 ఎంపీటీసీ లు ఒక జడ్పీటీసీ భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోబోతుంది. అని చెప్పడం ఈ కార్యక్రమం లో నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి మండల ఎన్నికల ఇంచార్జ్ తాటిపాముల శివకృష్ణ, బిజెపి నాయకులు మాధూరి ప్రభాకర్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, ఉపాధ్యక్షులు బట్టే రమేష్, కార్యదర్శులు గన్నేబోయిన మధు, బండెల సంజీవ, బిజెపి నాయకులు చానకొండ మల్లికార్జున చారి, బెల్లి లింగస్వామి, జెల్ల లక్ష్మీనారాయణ, బండమీది సుధాకర్, గోపగాని అశోక్, మచ్చ మహేష్, బోయపల్లి ప్రవీణ్, ఐలాపురం అశోక్, వీరమల్ల వీరేష్, భాషబోయిన నరేందర్ రెడ్డి, బి రాజు, గండికోట శ్రీనివాస్, బి వెంకటేష్, నల్లబోతు మధు, బొనగిరి వెంకటేష్, ఏ నూతల సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ డే సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ

**- చత్రపతి సాహు మహారాజ్ కు బడుగు బలహీనవర్గాలందరూ రుణపడి ఉండాలి**

**- జాజుల లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు జూలై 26:**
భారతదేశంలో మొట్టమొదటిసారిగా 123 సంవత్సరాల క్రితం 1902 జూలై 26న కొల్హాపూర్ సంస్థానంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సాహూ మహారాజ్ ఫర్మానా జారీ చేశారని దాని సందర్భంగా జూలై 26న రిజర్వేషన్ డే ను పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా మన దేశంలో కేవలం బ్రాహ్మణ వర్గాల వారే అన్ని ఉద్యోగాల్లో తిష్ట వేసిన సందర్భంలో 1894లో సాహు మహారాజ్ కొల్హాపూర్ సంస్థానానికి బాధ్యతలు స్వీకరించి ఉద్యోగాల్లో 97% పైగా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి సాహు మహారాజ్ ఆ తప్పును సరిదిద్దడానికి అతని రాజ్యంలో బడుగు బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి చారిత్రక నిర్ణయం తీసుకొన్నారని అన్నారు.బడుగు బలహీన వర్గాలంతా ఆయనకు రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య దోనేటి శేఖర్ మహేష్ మన కుమార్ హరి నవీన్ ఆదిత్య శివశంకర్ నాగరాజు చంటి అంజి రాజు లోకేష్ అఖిల్ శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన కార్గిల్ అమరవీర జవాన్లకు సెల్యూట్

**- అమర జవాన్ల పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి.**

**- జాజుల లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు జూలై 26:**
కార్గిల్ అమర జవాన్ల దినోత్సవం సందర్భంగా వారి యొక్క పోరాటాన్ని తలుచుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమర జవాన్ల యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ పాకిస్తాన్ పై 1999 జూన్ 26న కార్గిల్ యుద్ధంలో భారత్ సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ గా నిర్వహిస్తారని అన్నారు ఈ యుద్ధంలో ఎంతోమంది వీర జవాన్లు తమ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారని మంచు శిఖరాలపై మూడు నెలల పాటు వీర జవాన్లు పాకిస్తాన్ తో వీరోచితంగా పోరాడి వారి సైన్యాన్ని చిత్తుగా ఓడించి కార్గిల్ ను స్వాధీనం చేసుకున్నారని అన్నారు.వారి చేసే త్యాగాలను ప్రతి ఒక్క భారతీయుడు స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారుఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య ధోనేటి శేఖర్,పిచ్చయ్య,తుకారం, శ్రీను,ప్రసాద్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు షూస్, బెల్ట్,టై,ఐడి కార్డులు పంపిణీ




**మునుగోడు,జూలై 26 (వెలుతురు):**
మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ ఆధ్వర్యంలో సుమారు లక్ష విలువ చేసే షూస్,బెల్ట్,టై,ఐడి కార్డులు శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ గవర్నర్ రేపాల మదన్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పింది విని మంచి స్థాయికి ఎదగాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల్ని మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు.విద్యార్థుల క్రమశిక్షణ చూసి తనవంతు పాఠశాల అభివృద్ధికి 20 వేలు ప్రకటించారు.పాఠశాలకు సహకరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ సభ్యులను,అతిథులను పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ తలమల్ల మల్లేశం, పాఠశాల హెచ్ఎం సుంకరి భిక్షం గౌడ్, బాతరాజు అంజయ్య, పాల్వాయి హరిప్రసాద్, ఇంద్రకంటి ఇంద్రారెడ్డి, ఉప్పల రవికుమార్, సాధు కిరణ్ కుమార్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాతబోయిన రాములక్ష్మ, బోనగిరి సురేందర్,బన యాదగిరి రెడ్డి, ఎర్రబోతు,అద్దంకి సునీల్,పిఆర్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు యూసుఫ్ పాషా,మేకల అప్పల రెడ్డి,రాష్ట్ర నాయకులు వెంకన్న గౌడ్, కళావతి,ఎలైట్ సభ్యులు మల్యాల మల్లయ్య, గోవిందరెడ్డి, బోయపల్లి వెంకటేశ్వర్లు, రామ్ రెడ్డి,రాంబాబు,పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారిగా డా.చందర్



మెదక్ వెలుతురు న్యూస్ :
మెదక్ జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారిగా డాక్టర్ కాత్రోత్ చందర్ కు బాధ్యతలు ఇస్తూ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.పాపన్నపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా సేవలు అందిస్తున్న డాక్టర్ చందర్ కు వృత్తి రీత్యా సుమారు 36 సంవత్సరాల పాటు అనుభవం ఉందని జిల్లాలో మలేరియా నిర్మూలనకు కృషి చేయడానికి తోడ్పాటు అందిస్తామని, ప్రస్తుత వర్షాకాలంలో ఈగలు దోమలు వృద్ధి చెందటం వల్ల ప్రజలు మలేరియా లాంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని జ్వరం జలుబు దగ్గుతో బాధపడుతున్న వారు తమ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సత్వరమే చికిత్స తీసుకోవాలని ఈసందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అమానవీయా ఘటన...గుర్తు తెలియని రెండు రోజుల మగ శిశువు శవం చెత్త డబ్బాలో...!"

జహీరాబాద్ వెలుతురు జూలై 26:



గుర్తు తెలియని వ్యక్తులు మృతి చెందిన రెండు రోజుల శిశువు వ్మృతదేవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి క్యాంటీన్ ముందున్న చెత్త డబ్బాలో పారవేసిన ఘటన కలకలం రేపింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా అస్పత్రి ఆవరణలోని క్యాంటీన్ వద్ద ఉన్న చెత్త బుట్ట లో రెండు రోజుల క్రితం పుట్టిన మగ శిశువు గుర్తుతెలియని ఇద్దరు మహిళలు తీసుకొచ్చి చెత్త డబ్బాలో వేసి వెళ్లినట్లు సిసిటీవీ కెమెరాల్లో నమోదయ్యాయి. శిశువు మృతి చెందాక పారవేశారా? లేక బ్రతికుండగానే పోషణ భారంగా భావించి వదిలించుకున్నారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి శిశువు మృతదేహం తడుస్తూ చెత్త డబ్బాలో కనిపించడంతో ఉదయం క్యాంటీన్ నిర్వహకులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ శిశువు కాలుకున్న ఆసుపత్రి బ్యాడ్జితో, ఆసుపత్రిలోని సీసీటీవీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను పరిశీలిస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ తెలిపారు.

## మా డబ్బులు ఇప్పించండి సారు..!

**- జహీరాబాద్ మెప్మా ఉద్యోగుల ఆవేదన....**




జహీరాబాద్ వెలుతురు జూలై 26:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్వహించిన కుల గణ సర్వే, అసెంబ్లీ ఎన్నికల్లో మెప్మా ఆర్పి లతో విధులు నిర్వహించి ఇప్పటి వరకు డబ్బులు చెల్లించలేదని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మెప్మా ఆర్పి లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయానికి చేరుకొని ఆర్డీఓ ఆదికారులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్వహించిన కుల గణ సర్వే సందర్భంగా మేము 11 నవంబర్ 2024 నుండి 10 డిసెంబర్ 2024 వరకు ( ఒక నెల ) ఇంటింటికి వెళ్ళి సర్వేలు నిర్వహించమన్నారు. దీనికి సంభందించి రాష్ట్ర ప్రభుత్వం మాకు 1 ఇబి కి రూ. 10,000 రూపాయలు చొప్పున చెల్లిస్తామని తెలిపిన ఆదేశాలమేరకు మేము సర్వే డ్యూటీ నిర్వహించామని వారు పేర్కొన్నారు. అదేవిదంగా అప్పుడు ఒక్కొక్క ఆర్పి 2 ఇబి లు కూడ చేయడం జరిగిందని వారు తెలిపారు. కుల గణ సర్వేలు నిర్వహించి 7 నెలలు అయిన ఇంతవరకు మాకు దానికి సంభందిన డబ్బులు ఇంతవరకు ప్రభుత్వం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై మేము మా పై అధికారులకు ఎన్నో సార్లు విన్నవించుకొన్న వారి వద్ద నుండి ఎలాంటి సమాధానం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో మేము నిర్వహించిన డబ్బులు గత ఆర్డీఓ ఇస్తామని తెలిపి ఇంతవరకు ఇప్పించలేదని తెలిపారు. మాకు రావలిసిన కుల గణ సర్వే, అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించిన డ్యూటీ డబ్బులు ఇప్పించలగలరని వారు సమర్పించిన వినతిపత్రంలో జహీరాబాద్ ఆర్డీఓ ను కోరడం జరిగింది.

## రిటన్ గిఫ్టుగా భగవద్గీత



వెలుతురు నారాయణఖేడ్ జూలై 26 :
నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఒక లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ కుమారుడు శ్రీయాన్స్ బర్త్ డే వేడుకలు పద్మశాలి సంఘంలో ఘనంగా నిర్వహించిన అనంతరం భక్తులకు రిటర్న్ గిఫ్టుగా భగవద్గీతను అందించారు. భక్తులకు భగవద్గీత చదవడం అలవాటు చేసుకోవాలని ఒక ఆలోచనతోనే భగవద్గీతను గిఫ్ట్ గా ఇచ్చినట్లు గుండు శివకుమార్ తెలియజేశారు. పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాయిని శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ గోస్కె శ్రీనివాస్ లు మాట్లాడుతూ భగవద్గీత మానవుని జీవిత ప్రయాణానికి దిక్సూచి లాంటిదని హిందూ హైందవ సనాతన ధర్మాన్ని పెంపొందించే మార్గంలో ప్రతి ఒక్కరు భగవద్గీతను చదవడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేలుడు పదార్థాలతో బండరాల్లు పగలగొడుతున్న వారిపై కేసులు నమోదు

మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ :
మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామ పరిధిలోని గొలిగుడెం లో రామచంద్రా రెడ్డి అనే వ్యక్తి పొలంలో మధ్యాహ్నం సమయంలో ఎటువంటి అనుమతులు లేకుండా బండ రాళ్ళను పేలుడు పదార్థాలతో పగలగొడుతున్నారు.ఈ సమాచారం తెలుసుకున్న తూప్రాన్ ఎస్సై శివానందం సిబ్బందితో దాడి చేసి బిక్షపతి, బొల్లా బోయిన నర్సింలు, అంబాపురం రాజు



లతో పాటు ఒక కంప్రేస్సర్ ట్రాక్టర్ మరియు కొంత పేలుడు పదార్థాలు స్వాదీనం చేసుకోని కేసు నమోదు చేశారు.అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు కలిగిఉన్నా,ఉపయోగించినా చట్టప్రకారం చర్యలు



తీసుకుంటామని ఎస్సై శివానందం హెచ్చరించారు.

## ఆహార భద్రత కార్డుల కోసం నిరుపేదల నిరీక్షణ నేడు తీరింది

**- దారిద్య రేఖకు దిగువన ఉన్న రేషన్ కార్డు కలిగిన అత్యంత నిరుపేదకు సన్న బియ్యం పంపిణీ.**

**- యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు.**

**- రైతుల అవసరాలకు సరిపడా జిల్లాలో అందుబాటులో యూరియా ఎరువులు.**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

మెదక్ వెలుతురు న్యూస్ 26 జూలై:
నిరుపేద కుటుంబాలకు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇప్పుడు నెరవేరిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.శనివారం తూప్రాన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్నారు.అనంతరం తెలంగాణ రైతు అగ్రోస్ సేవా కేంద్రమును తనిఖీ చేశారు.తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్ సంబంధిత రెవిన్యూ అధికారు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 45 వేల కుటుంబాలు కొత్త రేషన్ కార్డులు మరియు కొత్త కుటుంబ సభ్యుల చేరిక ద్వారా లబ్ధి జరుగుతుందన్నారు.ప్రభుత్వం ముందు చూపుతో వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని మూడు నెలల రేషన్ ఒకేసారి అందించడం జరిగిందన్నారు. ఈరోజు ప్రభుత్వం అందించిన సన్న బియ్యాన్ని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సంతోషంగా ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రజా పాలన గ్రామ సభలో ప్రత్యేకంగా రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ కూడా అర్హత మేరకు రేషన్ కార్డులు అందించడం జరిగిందని అన్నారు. మీసేవలో



చేసుకున్న దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా ఎంక్వైరీ నిర్వహించి అర్హత ఉన్నవారికి ఆహార భద్రత కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు.కొత్త రేషన్ కార్డులలో పేర్లు చేర్చే ప్రక్రియ జరిగిందన్నారు.రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు.అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంను పరిశీలించారు.జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కలెక్టర్ స్పష్టం చేశారు.రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు.ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి,సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు.జిల్లావ్యాప్తంగా యూరియా సరిపడా అందుబాటులో ఉంచామని ఎక్కడా కొరత లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎరువుల పురుగు మందుల దుకాణాలను రెవెన్యూ,పోలీస్ వ్యవసాయ శాఖ సమన్వయంతో జాయింట్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని వివరించారు.ఫిజికల్ స్టాక్ ,ఈపాస్ మిషన్ ద్వారా తనిఖీ ప్రైవేట్ , ప్యాక్స్ డీలర్స్ యూరియా బ్లాక్ మార్కెట్స్ కు తరలిపోకుండా ఎంక్వైరీ చేయడం జరిగిందన్నారు.ఎంక్వయిరీలో జిల్లాలో ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరగటంలేదని నిర్ధారణ అయిందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఇంకనూ జూలై నెలలో రైతులకు ఎంత మేరకు అవసరం ఉంటుందో అంతకుమించి యూరియా నిల్వ ఉందన్నారు.ఆగస్టు మాసానికి సంబంధించి ముందుగా ప్రతిపాదన పంపించగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ముందుగానే యూరియా మంజూరు చేయడం జరుగుతుందన్నారు.అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని,ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కల్లూరి హనుమంతరావు పటేల్

### ప్రజా ప్రతినిధులు నాయకుల హర్షం అభినందనలు.

మెదక్ శివ్వంపేట వెలుతురు న్యూస్:
తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శివంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు ఎన్నికయ్యారు. గత పది సంవత్సరాల నుండి హనుమంతరావు మున్నూరు కాపు సంఘం యొక్క అభివృద్ధి, సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అందులో భాగంగానే గ్రామీణ స్థాయిలో కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన ప్రత్యేక దృష్టిసారించి వారి సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి కృషి చేశారు. అంతేకాకుండా నిరుపేదలకు పుస్తే మట్టేలు పంపిణీ చేయడం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. హనుమంతరావు సేవలను గుర్తించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు, సంఘం గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లు కల్లూరి హనుమంతరావును, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ శనివారం వేములవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో



కేహెచ్ ఆర్ కు నియామక పత్రం అందజేసీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంకే సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, రాష్ట్ర సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని, కమిటీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ సభ్యులందరికీ హనుమంతరావు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరసిద్ధి కాలనీ, శ్రీరామ కాలనీ, పార్వతి నగర్ సమస్యలు పరిష్కరించండి..

**- మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు బిజెపి కాంటెస్టెంట్ కార్పొరేటర్ మాసం గణేష్ వినతి...**




కరీంనగర్ వెలుతురు జూలై 26:
కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రస్తుత 39వ డివిజన్ లోని వరసిద్ధి కాలనీ, శ్రీరామ కాలనీ, పార్వతీ నగర్ లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం రోజున బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా ఆయా ప్రాంతాలకు కనీస రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్లు కూడా లేని దయనీయ



పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా శ్రీరామ కాలనీలో కనీసం ట్యాప్ కనెక్షన్లు కూడా లేని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత వానలతో ఇక్కడి ప్రాంతాల్లోని రహదారులన్నీ బురద మయంగా మారి , రాకపోకలు కొనసాగించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. వర్షపు నీరు రోడ్ల పైనే నిలవడం , లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు .ఇక్కడి ప్రాంతంలో నెలకొన్న ప్రధాన సమస్యలన్నింటిపై దృష్టి పెట్టి పరిష్కరించాలని మాసం గణేష్ ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్కు విజ్ఞప్తి చేశారు.

## వృధాగా పోతున్న నారింజ నీళ్లను అరికట్టాలి

**ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..**

జహీరాబాద్ వెలుతురు జూలై 26:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు లోగల నారింజ ప్రాజెక్టను ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం శనివారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ వర్షాకాలం మొదలైన మొదటి వర్షానికే నారింజ పూర్తిగా నిండిపోయి ఆ నీరంతా కర్ణాటకకు వృధగా వెళ్లిపోతున్నదని తెలిపారు. ఈ బ్యారేజ్ కు 3000 ఎకరాల ఆయకట్టు స్థిరికరించ బడియున్నది కానీ ఉపయోగంలోకి ఎప్పుడు రాలేదన్నారు. గతంలో కాలువలు మరమ్మతుల కొరకు నిధులు వచ్చి అన్నారు టెండర్ అయిందన్నారు, పనులు ప్రారంభిస్తామన్నారు కానీ పరిస్థితి మాత్రం ఇక్కడ వేసిన





గొంగడి అక్కడే ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దానికున్న గేట్లను చూస్తే భయం అనిపిస్తున్నది ఈ వచ్చిన నీటి ప్రవాహానికి ఆతర్వాత గేట్లపై నుండి నీళ్ళు బోర్లీ పోవడం వల్ల గేట్లు నిరుపయోగం అయ్యాయని అన్నారు. ఒక బ్యారేజ్ లో ఎక్కువైన నీరు గేట్ల కింద నుండి పోవాలి కానీ ఇక్కడ పైనుండి పోతున్నాయని, దీనివల్ల గేట్లన్ని పాడైపోయి, ఆగేట్ల మందం కూడా తగ్గినట్లు అనిపిస్తున్నదని తెలిపారు. దీనివల్ల ఎప్పుడైనా ఏమైనా జరుగవచ్చు తెలిపారు. దీనిపైన అధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం, మరమ్మతులు చేయకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. బ్యారేజీ పైన ఉన్న దారి రెండు రాష్ట్రాలను కలిపే దారి అని ఆ దారి కూడా చాలా చిన్నగా అయిందని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. ఈ ప్రాజెక్టు వలన చుట్టు ప్రక్కల సుమారు 14 గ్రామాలలో భూగర్భ నీటి మట్టం పెరిగే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. నారింజలో చుట్టు ప్రక్కల గల పారిశ్రామిక కలుషిత కర్మాగారల వల్ల ముఖ్యంగా అల్లనా కాలుష్య జలాలను ఇందులో కలుపుతున్నారని ఆరోపించారు. అధికారులకు ఎంత విన్నవించినా కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సంబధిత అధికారులు ప్రజల కొరకు పనిచేయాలి అని కానీ ఈ కలుషిత కర్మాగారాల లంచాల కొరకు కాదని గ్రహించాలని కోరారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు మేల్కొని వృధాగా పోతున్న నీటిని, బ్యారేజ్ గేట్లను మరమ్మతులు చేసి కలుషిత నీటిని నారింజలో కలవనివ్వకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.నర్సింలు, శికారి గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, చెంగల్ జైపాల్, శికారి శ్రీనివాస్, యం.జైపాల్, విరేశం, తదితరులు ఉన్నారు.

# పేకాట రాయులు అరెస్ట్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 26**

తేది 25.07.2025 రోజు సాయంత్రం రామన్నపేట గ్రామం లో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వం నిశేదించిన పేకాటను ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా! అట్టి సమాచారం మేరకు ఎస్ ఐ రామన్నపేట ఆదేశాను సారం సిబ్బంది కలిసి రామన్నపేట లో ఉన్న బి సి హాస్టల్ పక్కన ఉన్న పల్లపు రమేష్ ఇంటి దగ్గరికి వెళ్లి చూడగా పేకాట ఆడుతున్న బోయిన గోవర్ధన్ , పల్లపు సమ్మయ్య, విరమల్ల నరసింహ , గుంజ నాగరాజు మరియు నజీర్ లు లను పట్టుకొని వారి దగ్గర నుండి 5 మొబైల్ ఫోన్ లను మరియు 1450/- రూపాయలను స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము. రామన్నపేట ఎస్సై డి. నాగరాజ్, తెలిపారు.

# ఎఐటియుసి వైఫల్యంతోనే వర్క్‌షాప్‌లో ప్రైవేటు ఎలక్ట్రీషియన్ల నియామకము.

- టి.బి.కే.ఎస్. నేతల ఆగ్రహం.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 26**

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి వర్క్‌షాప్ పరిధిలో, ప్రైవేటు ఎలక్ట్రిషియన్ల, హెల్పర్ల నియామకం, ఏఐటియుసి యూనియన్ వైఫల్యమే అని, టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు, మల్రాజు శ్రీనివాసరావు ఆరోపించారు. శనివారం ఏరియా వర్క్ షాపును టీబీజీకేఎస్ నాయకులతో కలిసి సందర్శించి మాట్లాడారు, ప్రస్తుతం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యాజమాన్యంతో పోరాటం చేయలేక, వారు చెప్పినదానికి తల ఊపుతూ ప్రైవేటు కార్మికులను ప్రవేశపెట్టారని మండిపడ్డారు. వర్క్ షాపు కార్మికులను మభ్యపెట్టడానికి ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, కలసి ఒకరోజు ధర్నా నిర్వహించారని, అది ధర్నా కాదు, డ్రామా అని, దానికి కార్మికులు ఎవరు మోసపోరని వాస్తవాలు గ్రహించి రానున్న రోజుల్లో ఆ యూనియన్లకు గుణపాఠం చెబుతారని అన్నారు. గతంలో టీబీజీకేఎస్ అధికారంలో ఉన్నప్పుడు, యాజమాన్యంతో అన్ని వేదికలపై చర్చించి, ప్రైవేటు వ్యవస్థను అడ్డుకున్నామనీ, మళ్లీ టీబీజీకేఎస్ గెలిచిన తర్వాత, ప్రైవేట్ నియామకాలకు తలవంచే పరిస్థితి రాకుండా చూస్తామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు ధరావత్ మంగీలాల్, ఏరియా కార్యదర్శి మారిన వెంకటేష్, ఓరం కిరణ్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి గాజవేని శ్రీనివాస్, సురేష్ , కమిటీ సభ్యుడు వైకుంఠం, స్టోర్ ఫిట్ కార్యదర్శి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల అధిక ధరలకు అమ్మితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

- జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్.





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 26**

మంచిర్యాల జిల్లాలోని వ్యవసాయదారులకు, అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, రైతులు పుకార్లు నమ్మవద్దని, ఎరువుల వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టిస్తూ, అధిక ధరలకు అమ్మినట్లు తెలిస్తే, క్రిమినల్ చర్యలు తప్పవని, జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ అన్నారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని ఎరువుల దుకాణాలను, ఏవో ప్రేమ్ కుమార్, తాసిల్దార్ ఎల్ కృష్ణ, వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసరావు లతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ లను, ఎరువులను, మందులను, వాటి వివరాలను పరిశీలించారు, అనంతరం ఎరువుల గోదాములను తనిఖీ చేసి నిల్వల వివరాలను సేకరించారు, ఈ సందర్భంగా వ్యాపారులతో మాట్లాడుతూ, ఎరువుల కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మిన, నకిలీ మందులు విక్రయించిన, లైసెన్సులను రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులకు సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని విడతలవారీగా ఎరువులను అందిస్తామని, ఇతరులు సృష్టించే అపోహాలు నమ్మి రైతులు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.


# పేకాట రాయులు అరెస్ట్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 26**

తేది 25.07.2025 రోజు సాయంత్రం రామన్నపేట గ్రామం లో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వం నిశేదించిన పేకాటను ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా! అట్టి సమాచారం మేరకు ఎస్ ఐ రామన్నపేట ఆదేశాను సారం సిబ్బంది కలిసి రామన్నపేట లో ఉన్న బి సి హాస్టల్ పక్కన ఉన్న పల్లపు రమేష్ ఇంటి దగ్గరికి వెళ్లి చూడగా పేకాట ఆడుతున్న బోయిన గోవర్ధన్ , పల్లపు సమ్మయ్య, విరమల్ల నరసింహ , గుంజ నాగరాజు మరియు నజీర్ లు లను పట్టుకొని వారి దగ్గర నుండి 5 మొబైల్ ఫోన్ లను మరియు 1450/- రూపాయలను స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము. రామన్నపేట ఎస్సై డి. నాగరాజ్. తెలిపారు


# రాహుల్‌ను అంబేద్కర్‌తో పోల్చడమా

**మండిపడ్డ బిజెపినేత షెహజాబ్**

**న్యూఢిల్లీ,జూలై26( వెలుతురు):**

ఓబీసీ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పూర్తిగా అర్థం చేసుకోవడంలో విఫలమయ్యానని, దానిని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నానని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీ తల్కటోరా స్టేడియంలో చేసిన వ్యాఖ్యలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాహుల్‌కు కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ మద్దతుగా నిలిచారు. ఓబీసీలకు రాహుల్ శుక్రవారం నాడు మాట్లాడుతూ, 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉంటు-న్నానని, అయితే ఓబీసీ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను తాను పూర్తిగా అర్థం చేసుకోవడంలో చారిత్రాత్మకంగా విఫలమయ్యానని అంగీకరించారు. వ్యవసాయ ఉత్పత్తి, మౌలిక సదుపాయాల అభివృద్ధి సహా దేశ ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా వారికి తగిన గుర్తింపు, ప్రతిఫలం లభించడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుల సర్వేతో రోల్ మోడల్‌గా నిలిచిందని ప్రశంసించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రతిచోటా ఇలాంటి సర్వేలను అమలు చేస్తుందన్నారు. రాహుల్‌ను రెండో అంబేద్కర్‌గా ఉదిత్ రాజ్ అభివర్ణించడంపై బీజేపీ ప్రతినిధి షెహజాబ్ పూనావాలా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ రెండో అంబేద్కర్ గురించి మాట్లాడుతోందని, కానీ ఒరిజనల్ అంబేద్కర్‌ను ఏనాడు గౌరవించలేదని విమర్శించారు.

# సైనికుల త్యాగాలకు ప్రతిబింబం “కార్గిల్ దివస్”

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 26**

సైనికుల త్యాగాలకు ప్రతిబింబం “కార్గిల్ దివస్” అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని కార్మికుల త్యాగాలకు ప్రతిబింబమని, 1999 లో నావీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సమిష్టిగా పోరాడి మన దేశ సరిహద్దులను కాపాడారని, ఆ సమయంలో పోరాడి అమరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు. భారత దేశాన్ని సరిహద్దులలో సైనికులు 365 రోజులు 24 గంటలు ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపాడుతున్నారని, దేశ ప్రజల రక్షణ కోసం అందరినీ వదిలి దేశ సేవలో ఉన్నారని తెలిపారు. నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులకు భావితరాలకు తెలిసే విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. గౌరవంగా కార్గిల్ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. మాజీ సైనికులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్.సి.సి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు సమావేశాల్లో, బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి.

**తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు.**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 26**

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో, బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని, మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు, శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంటు సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీలకు గాను, 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయని, దేశంలోని తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినప్పటికీ, బీసీ రిజర్వేషన్ బిల్లు ఎందుకు ప్రవేశ పెట్ట లేరో, బీసీ సమాజానికి చెప్పాలని వాళ్ళు డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన, బీసీలకు ప్రజాస్వామ్య వాటా దక్కకపోవడం బాధాకరమని, దేశ జనాభాలో 10 శాతం లేని అగ్రకులాలే దేశాన్ని, రాష్ట్రాన్ని 78 సంవత్సరాలుగా పరిపాలిస్తున్నారని అన్నారు. దేశ జనాభాలో బీసీలు 60 శాతం ఉన్న, రాజ్యాధికారం మాత్రం అందరిని ద్రాక్షగా మారిందని, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం అంటే ఇదేనా, అని ప్రశ్నించారు. ఎంత జనాభా ఉంటే అంత శాతం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగం చెబుతున్న, అగ్రకులాలు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గజెల్లీ వెంకటయ్య, సీనియర్ నాయకుడు కర్ర లచ్చన్న, జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, కార్యదర్శి శాఖ పురి భీమ్సేన్, అంకం సతీష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచన.







**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 26**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వంటగది సందర్శించి వంటలు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి, వారి సమస్యలను తెలుసుకుంటూ, అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తూ నాణ్యమైన భోజనాన్ని ఇవ్వాలని, ఏవైనా విద్యార్థుల నుండి ఫిర్యాదులు అందితే సహించేది లేదని నిర్వాహకులను హెచ్చరించారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 26**

ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యాసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ఉదయం 8 గంటలకు జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వసతి గృహ పరిసరాలను పరిశీలించి, మెస్ కమిటీ సభ్యులతో రోజువారి ఆహార పట్టిక అమలుపై వివరాలు అడిగి తెలుసుకుని, విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించడం జరుగుతుందని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులు వినియోగించాలని, విద్యార్థులకు వేడి భోజనం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థినుల మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సరైన మార్గ నిర్దేశం చేసి వారిలో మనోధైర్యాన్ని కల్పించాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. వసతి గృహంలో నెలకొన్న నీటి సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకురాగా బోర్ వెల్ మంజూరు చేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని సాయికుంటలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్. దుర్గాప్రసాద్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం. రవీందర్, వసతి గృహ సంక్షేమ అధికారి డి. చందన సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

**- భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం**

**- దళాలతో కలిపి ప్రత్యేకంగా రుద్ర విభాగం**

**- సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి**




**న్యూఢిల్లీ,జూలై26( వెలుతురు):**
పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు- జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు- ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు-చేసినట్లు- తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు- ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు- ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే-జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

## బిసి రిజర్వేషన్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధమే

**- కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం**

**- మంత్రివర్గంలో బిసిలకు పెద్దపీట వేయాలి**

**- బిజెపి మెదక్ ఎంపి రఘునంద్ రావు డిమాండ్**



**హైదరాబాద్,జూలై26( వెలుతురు):**
బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆయన బహిరంగ సవాల్ విసిరారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రఘునందన్ రావు ధ్వజమెత్తారు. నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీలకు ఏం చేసిందో నేను చెబుతా. మరి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో పీసీసీ చీఫ్, విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా అని రఘునందన్ రావు సవాల్ విసిరారు. తాను గణాంకాలతో చర్చకు వస్తానని, ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం మళ్ళీ ఏర్పాటు చేయాలని, బిసిలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం కరెక్టేనా ఆది సీనన్నా అని ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ 250 మందిని ముఖ్యమంత్రులను చేస్తే అందులో 43 మంది మాత్రమే ఓబీసీలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ 68 మంది ముఖ్యమంత్రులను చేస్తే అందులో 21 మంది ఓబీసీలు ఉన్నారని పేర్కొన్నారు. అంటే, బీజేపీ 31 శాతం ఓబీసీలను సీఎంలుగా చేసింది, కాంగ్రెస్ పార్టీ 17 శాతం మందిని మాత్రమే సీఎం చేసిందని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీకి బండి సంజయ్ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఏ కూటమిలో 20 మంది ముఖ్యమంత్రులు ఉంటే ఐదుగురు ఓబీసీలు, ముగ్గురు ఎస్టీలు, ఇద్దరు మైనార్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్నారని తెలిపారు. మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో కేవలం ఇద్దరు ఓబీసీలు మంత్రులుగా ఉంటే, మోడీ క్యాబినెట్‌లో 21 మంది ఓబీసీలు మంత్రులుగా ఉన్నారని గణాంకాలు చెప్పారు. దేశానికి రాష్ట్రపతిగా దళితులను, గిరిజనులను చేసిన ఘనత బీజేపీదని రఘునందన్ రావు అన్నారు. తెలంగాణకు రెండు కేంద్ర మంత్రి పదవులు ఇస్తే, అందులో ఒక బీసీకి మంత్రి పదవి ఇచ్చామని గుర్తుచేశారు. ఇకపోతే కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ ఎపిసోడ్ పై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేటీఆర్ బీజేపీ ఎంపీలపై బట్ట కాల్చి మీద వేశాడని మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో కేటీఆర్ మొదట కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తనపై ఆరోపణలు చేశారని రఘునందన్ రావు గుర్తుచేశారు.

# బిఆర్ఎస్ పార్టీ.. పదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదు

**- ఇచ్చిన మాట ప్రకారం రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నాం**

**- నెమలిగుట్టతాండలో బీటీ రోడ్డు ప్రారంభోత్సవం, జేపల్లిలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**వెలుతురు, కల్వకుర్తి 26 జూలై:**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడి న తరువాత అధికారంలో ఉన్న పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులందరికీ అన్ని సంక్షేమ పథకా లను విడుదల వారీగా అందజేస్తు న్నామని ఆయన పేర్కొన్నారు. చా రకొండ మండలం పరిధిలోని జెపల్లి గ్రామ పంచాయతీలోని నెమలిగుం ట తండా నుంచి జూపల్లి వరకు 2 కోట్ల 70 లక్షల వ్యయంతో నూతనం గా నిర్మించిన బీటీ రోడ్డు ప్రారంభోత్సవం శనివారం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ జేపల్లి గ్రామపం చాయతీ అధ్యక్షులు ఎండి సిరాజ్, మాజీ ఎంపిటిసి నృపాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జేపల్లి గ్రామంలో నిర్వహించిన సభాకార్యక్రమంలో పలు వురు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. అంతకు ముందు జేపల్లి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకు లతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పూలమాలవేసి, అనంతరం ప్రసంగిం చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల అభ్యు న్నతికి పెద్దపీట వేస్తూ మహాలక్ష్మి పథకం



అమలు చేస్తోందని అన్నా రు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని వి మర్శించారు. ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభు త్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దేశంలో సన్నబి య్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డిని కొని యాడారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు వివిధ సంక్షేమ పథకాలు తమకు రాలేదని ఎవరు బాధపడొ ద్దని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి రేషన్‌కా ర్డులు మంజూరు చేశారని, ఇందిర మ్మ ఇళ్లు ఇచ్చామని ఇంకా ఎవరై నా రానివారుంటే దరఖాస్తు చేసుకో వచ్చన్నారు. ముఖ్యంగా దోమల గట్టు తండ నుండి నెమలి గుట్ట తండా వరకు బీటీ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో 50 ఇందిరమ్మ ఇళ్లు, బీసీ, ఎస్టీ కమి టీ హాల్, సిస్ రోడ్స్, మహిళా శక్తి కమిటీ హాల్, అంగన్ వాడి భవన్ తదితర సమస్యలపై స్థానిక నాయ కులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అం దజేశారు. ఇందుకు



ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించి సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని హామీ ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొ ల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బా లాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపతిరెడ్డి, మండల అధ్యక్షులు బలరాం గౌడ్, కల్వకుర్తి బ్లాక్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, పర్వత్ రెడ్డి, జూపల్లి మాజీ సర్పంచ్ బాల్ రాజు, పార్టీ యువ నాయకులు పవన్ నాయక్, అశోక్ నాయక్, మాజీ వార్డు సభ్యు లు జైపాల్ నాయక్, నారియా, శ్రీను నాయక్, డి.యా దగిరి, వి.వెంకటయ్య, గ్రామస్థులు, యువత తది తరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన..

### నూతన రేషన్ కార్డులు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్...



**చిగురుమామిడి వెలుతురు జూలై 26:**
హుస్నాబాద్ నియోజకవర్గం చిగురు మామిడి మండల కేంద్రంలో మహా లక్ష్మి గార్డెన్ లో నూతన రేషన్ కార్డులు & కళ్యాణ లక్ష్మి,, సీఎంఆర్ఎఫ్ చెక్కులు,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు,స్టీల్ బ్యాంక్ సామాగ్రి & కాటమయ్య రక్షణ కవచాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ ,లక్ష్మి కిరణ్ , హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఇతర ముఖ్య నేతలు, అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురు మామిడి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన్నారు గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు .కొత్తగా పుట్టిన వారు పెళ్లి అయి వచ్చిన వారికి కూడా ఇవ్వలేదు ప్రజా పాలన ప్రభుత్వం లో చిగురు మామిడి మందుల్లో రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు అప్లై చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం ఈ మండలంలో 1727 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం కొత్తగా 3988 మంది రేషన్ కార్డులో పేర్లు నమోదు చేసుకున్నారు ఈరోజు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 7 మందికి చెక్కులు ఇస్తున్నాం గతంలో ములకనూరు 284 డబుల్ బెడ్ రూం లు సంక్షన్





చేసుకున్నాం.. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 1224 ఇందిరమ్మ ఇళ్లు సంక్షన్ చేసుకుంటే అందులో 400 ఇళ్లు మాత్రమే కట్టారు ఇప్పటికీ 341 ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేసుకున్నాం..అందులో 105 మంది ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పని నడుస్తుంది..మిగిలినవి ప్రారంభించాలి ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారికి ఇబ్బంది ఉంటే మహిళా సంఘాల నుండి లక్ష రూపాయలు వరకు రుణం ఇస్తున్నారు. 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాం.. 62 మందికి cmrf కింద 21,35, 000 రూపాయలు అందిస్తున్నాం వడ్డీలేని రుణాలు కోటి 26 లక్షల 63 వేలు రూపాయలు చెక్కులు అందిస్తున్నాం 50 మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నాం చిగురు మామిడి మండలంలో 46 హెూటల్ లు ఉన్నాయి..వారికి 100 చొప్పున గ్లాస్ లు అందించాం ఈ మండలంలో ఇప్పటికీ 20 యూనిట్లు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం.. త్వరలో 17 యూనిట్లు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తాం పెళ్ళిళ్ళు శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం.. గవర్నర్ ద్వారా కోహెడ మండల కేంద్రంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభం చేశాం



పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మన ఆరోగ్యాలను కాపాడుకోవడానికి స్టీల్ సామాగ్రి వాడాలి.. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.. భవిష్యత్ లో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలి.. స్టీల్ బ్యాంక్ వాడేలా హెూటల్ లలో చూడాలి అధికారులు చర్యలు తీసుకోవాలి ప్రతి ఇంట్లో కరివేపాకు , నిమ్మ , జామ, మునగ చెట్లు నాటాలి .. ఇళ్లు కట్టే ప్రతి ఇంట్లో ఈ నాలుగు మొక్కలు పెరగాల్సిందే.. అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత ప్రయాణాలు సంబరాలు జరుపుకున్నాం మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం ఇందిరమ్మ ఇళ్లు , కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచాం కాంగ్రెస్ వస్తె కరెంట్ ఉండదన్నారు..ప్రజలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా కరెంట్ అందిస్తున్నాం సాగు నీరు అందిస్తున్నాం..పంట ధాన్యం కొనుగోలు చేస్తున్నాం మీరు ఊహించిన దానికన్నా ఎక్కువగా ప్రభుత్వ కార్యక్రమాలు జరుగుతున్నాయి..



## గంజాయి అమ్ముతున్న ఐదుగురి అరెస్ట్

గుడివాడ,జూలై26( వెలుతురు):

గంజాయి అమ్మకాలు నిర్వహిస్తున్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.3 కేజీలు స్వాధీనం చేసుకున్నట్లు– 1 టౌన్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌లో సిఐ మాట్లాడుతూ కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గంగాధర్‌రావు ఆదేశాల మేరకు గుడివాడ సబ్-డివిజనల్ పోలీసు ఆఫీసర్ ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో శుక్రవారం స్థానిక ధనియాలపేట సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న డొంక రోడ్డులో గంజాయి అక్రమంగా అమ్మకాలు నిర్వహిస్తున్న ఐదుగురిని అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి 1.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించామన్నారు. 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేసిన, అమ్మిన, తాగినా, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

- కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు
- నికరజలాలే లేనప్పుడే మిగులు జలాలు ఎక్కడివి
- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం
- కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు

హైదరాబాద్,జూలై24( వెలుతురు):



సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు– చేసిన సదస్సులో గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్‌ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అవసరమైతే భారత రాష్ట్రపతి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీ–ఎంసీలు, ఏపీకి 513 టీ–ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీ-ఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నారని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటు న్నారని మండిపడ్డారు. కచ్చితంగా తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీ–ఎంసీలు కేటాయించాలని కోరారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నీటి అవసరాలు, పరిశ్రమల కోసం వాటిని వినియోగించుకుంటామని లేఖలో పేర్కొన్నారని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు 400 టీ–ఎంసీలు వినియోగించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ లెక్క తేలకుండా బనకచర్ల ప్రాజెక్టు ఎట్లా కడుతావని రేవంత్ రెడ్డి అడుగాలి కదా అని ఆయన ప్రశ్నించారు. గోదావరి నీటి లెక్క తేలకుండా, వాటా తేలకుండా రాత్రికి రాత్రి ప్రాజెక్టు కడితే తెలంగాణ ఊరుకోదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. దీనికి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నా తెలంగాణ సమాజం ఒప్పుకోదని అన్నారు. నీళ్ల కోసం మరోసారి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తుందని.. మరోసారి యూనివర్సిటీలు ఉద్యమ వేదికలు అవుతాయని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్టు కోసం రేవంత్ రెడ్డి సంతకాలు పెడితే కేసీఆర్ ఊరుకోడు.. రైతులు ఊరుకోరని అన్నారు. సుప్రీంకోర్టుకైనా వెళ్తాం.. బోర్డును దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ వాటాలో చుక్క నీటిని వదలుకోమని స్పష్టం చేశారు.ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును రూపకల్పన చేసేందని హరీశ్‌రావు అన్నారు. పోలవరం ప్రాజెక్టును కట్టి కృష్ణా పరివాహక ప్రాంతానికి నీటిని తీసుకెళ్తామని చెప్పారని తెలిపారు. 1980లో బచావత్ ట్రిబ్యునల్ 80 టీఎంసీలను కృష్ణా నదికి తరలిస్తే, నాగార్జునసాగర్ మీద ఉన్న 45 టీఎంసీలను తెలంగాణకు ఇవ్వాలని చెప్పారని అన్నారు. ఆ 45 టీ-ఎంసీలు మాకు ఇవ్వడానికి చంద్రబాబు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలో నాగరికత ఉంటుం–దని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా మనం దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. గోదావరి బనకచర్ల ద్వారా తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని హరీశ్‌రావు అన్నారు. దీనిపై గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ–ల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. పోతిరెడ్డి పాడు వెనుక కాంగ్రెస్ రెగ్యులేటర్ బనకచర్ల అని ఆయన స్పష్టం చేశారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు తరలిస్తారని తెలిపారు. పోలవరం నుంచి 2 టీఎంసీల నీటిని తరలించేందుకే బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. గోదావరి నది ఏడు రాష్ట్రాల్లో ప్రవహిస్తుందని తెలిపారు. నదీపరివాహక ప్రాంతాల ఆధారంగా ట్రిబ్యునల్ నీళ్ల పంపిణీ చేస్తారని అన్నారు. ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ఏర్పాటు– చేస్తారని వివరించారు. ఏ రాష్ట్రానికి ఎన్ని నీళ్లు అవసరమో ట్రిబ్యునల్ కేటాయిస్తుందని తెలిపారు. ట్రిబ్యునల్ ఒకసారిగా నీటి కేటాయింపులు చేస్తే సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకోలేదని పేర్కొన్నారు. వరద జలాలతోనే బనకచర్ల కడుతామని చంద్రబాబు అంటు–న్నారని అన్నారు. కానీ ఇంకా నికర జలాల లెక్కే తేలలేదు, వరద జలాలు ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకొచ్చామని గుర్తుచేశారు. 240 టీఎంసీల నీళ్ల వాడుకునేలా 18రకాల అనుమతులు తీసుకొచ్చామని చెప్పారు. 2018లో కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులు నిలిపివేయాలని చంద్రబాబు లేఖ రాశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రాజెక్టులను చంద్రబాబు అడ్డుకున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ ఖమ్మంలో భక్తరామదాసు ప్రాజెక్టు 10 నెల్లలో పూర్తి చేశామని చెప్పారు. పాలేరు నియోజకవర్గానికి కేసీఆర్ సాగునీరు ఇచ్చారని అన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు 25 టీ–ఎంసీలు సరిపోతలేదని 40 టీ–ఎంసీలకు పెంచుకున్నామని తెలిపారు. దాన్ని కూడా 2015లో చంద్రబాబు ప్రభుత్వం లేఖ రాసిందని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి డిండి ప్రాజెక్టులను కూడా ఆపాలని బాబు లేఖ రాసిందని అన్నారు. ఇప్పుడేమో ఏపీ, తెలంగాణ రెండు కండ్లు అంటు–న్నాడని మండిపడ్డారు. నేను ఎప్పుడూ తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోలేదని చంద్రబాబు చెబుతున్నాడని గుర్తుచేశారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ఊరుకోలేదని తెలిపారు. కేసీఆర్ మంచినీటి కోసం అంటూ రూ.30వేల కోట్లతో పాలమూరు ప్రాజెక్టును 80 శాతం పూర్తి చేశారని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. అందుకే బనకచర్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# వరంగల్ జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరాలి

- జిల్లా ప్రగతికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ఉమ్మడి వరంగల్ జిల్లా రివ్యూ సమావేశంలో మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు
- రివ్యూ మీటింగులో పాల్గొన్న ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ప్రభుత్వ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు



హైదరాబాద్ వెలుతురు జూలై 26:

వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలని... జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్‌లు, గురుకుల పాఠశాలలను సీఎం ఆదేశాల మేరకు వారంలో ఒకటి, రెండుసార్లు సందర్శించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా ప్రగతికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రివ్యూ సమావేశంలో మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు చేశారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో రివ్యూ మీటింగు జరిగింది. వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై మంత్రులు సంయుక్తంగా సమీక్షించారు. ఈ సమావేశం ఇన్–చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరగగా, మంత్రి సీతక్క, ప్రభుత్వ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. ఎయిర్ పోర్టుకి అవసరమైన పనుల మీద దృష్టి సారించాలని మంత్రి సురేఖ చెప్పారు. వెటర్నరీ ఆసుపత్రులను కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. వర్షాకాలంలో పశువులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్ని సంకల్పంతో పని చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డిపీఆర్, టెండర్, పనులు ప్రారంభించడానికి%ొ% పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం రూ. 205 కోట్లను విడుదల చేసినట్టు చెప్పారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు సంబంధించి ప్రగతి జరుగుతుందన్నారు. వెటర్నరీ హాస్పిటల్, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించాలు నిర్మించాలని చర్చించినట్టు చెప్పారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రూ. 4,170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భద్రకాళి ఆలయ మాడ వీధులతోపాటు కల్యాణ మండపం, పూజారి నివాసం, విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తానే స్వయంగా వస్తానని చెప్పారు. రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జితో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తి చేయాలన్నారు. ఈ రివ్యూ మీటింగులో ఎంపీ పి. బలరాం నాయిక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, , కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, నాయిని రాజేందర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్లు సత్యశారద, స్నేహ శబరీష్, రాహుల్ శర్మ, రిజ్వాన్ భాషా షేక్, ఆయా జిల్లాల ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ నుంచి గల్లీ దాకా బిజెపిపై విమర్శలు చేయడం ఒక పరిభాషగా మారిపోయింది

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధాన కార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాలన మీద, ప్రజల మీద నిజమైన విశ్వాసం ఉన్న నాయకుడు అయితే, తన పదవి కోసం ఢిల్లీ పెద్దల ముందు ఇలా వేడుకోరు. సోనియా గాంధీ కేవలం – "మీ సమావేశానికి రాలేకపోతున్నాను. ఆహ్వానం పంపినందుకు ధన్యవాదాలు. అభినందనలు అని లేఖ రాస్తే.. దాన్ని ఆస్కార్ లెవెల్‌కి తీసేకెళ్లి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నడు. అది తన లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్! ఆస్కార్ అవార్డు! నోబెల్ ప్రైజ్ అంట. తన జీవితంలో ఇది గొప్ప ఘట్టం అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్పందించడం అసంభావ్యంగా ఉంది. ఇంత దౌర్భాగ్యంగా, ఒక ముఖ్యమంత్రి ఆ పేపర్‌లో ఏముందో చూడకుండా, సోనియా గాంధీ ఆ లేఖలో ఏం రాశారో చదవకుండా, అంత ఉద్వేగానికి గురయ్యేలా నటించడం%ొ% బహుశా సినిమాలకు వెళ్లినట్లయితే నిజంగానే ఆస్కార్ వస్తుందేమో! ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో రేవంత్ రెడ్డి పగటి వేషగాళ్లను మైమరిపించే ప్రయత్నం చేశారు. కానీ చివరికి ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కాకుండా, మొత్తం యాక్షన్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లిన తర్వాత, దత్తాత్రేయ ని భారత ఉపరాష్ట్రపతిగా చేయాలని ప్రతిపాదించాలని, అందుకు తాను AICCతో మాట్లాడుతానని చెప్పుకొచ్చారు. అసలు ఆయన మాటల్లో ఆలోచన ఉందా? అర్థం ఉందా? అసలు ఈ వ్యవహారంలో ఆయన ఎందుకు మాట్లాడుతున్నారో కూడా ఆయనకే తెలియని స్థితి. నిజంగా రేవంత్ రెడ్డికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే రేవంత్ ప్రభుత్వంలోని మంత్రివర్గంలోని పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడాలి. కాంగ్రెస్ మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లాంటి నాయకులను సీఎంగా నియమించాలి. లేకపోతే ఇష్టం వచ్చినట్టు ఇంకో పార్టీ మీద విమర్శలు చేయడం మానుకోవాలి. వాళ్లు చిన్నప్పటి నుంచే పార్టీ కోసం పనిచేస్తున్నారు. ఇంకో పార్టీ నుంచి వచ్చినవాళ్లు కాదు. పార్టీ మారినవాళ్లు కాదు. ఐదు పార్టీలు మారినవాళ్లు కాదు. అధికారం ఉన్నప్పుడు పనిచేశారు, లేకపోయినప్పుడు కూడా పార్టీ కోసం కృషి చేశారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడారు. కానీ రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించారు. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ మీద, కేసీఆర్ మీద వ్యతిరేకతతో కాంగ్రెస్ గెలిస్తే తానే గెలిపించానంటూ అంటూ గొప్పలు చెబుతున్నాడు. పొన్నం ప్రభాకర్ నిజంగా బీసీల పక్షాన ఉంటే, మీ ప్రభుత్వానికి బీసీల పట్ల ప్రేమ ఉంటే, మీరు ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ ఎంతవరకు అమలు చేశారనేది తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఎందుకంటే 42% రిజర్వేషన్లు కోర్టులో ముడిపడి ఉన్నాయి. కోర్టులలో కేసులు నడుస్తున్నాయి. ఆర్డినెన్స్‌లు, గవర్నర్ సిఫార్సులు, రాష్ట్రపతి ఆర్డర్లతో సంబంధాలు ఉన్నాయి. ఇలా ప్రతి అంశం స్పష్టంగా ఉంటేనే ప్రజలు నమ్ముతారు. బీసీ సబ్ ప్లాన్ కు నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ ఇచ్చినపాపాన పోలేదు. బీసీ సంక్షేమం కోసం ఏడాదికి రూ. 20,000 కోట్లు ఇస్తానని ప్రకటించారు. కానీ ఒక బడ్జెట్‌లో రూ. 9,000 కోట్లు, ఇంకో బడ్జెట్‌లో రూ. 6,000 కోట్లు మాత్రమే కేటాయించారు. మిగతా నిధుల సంగతేంటి? ఎంబీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తానన్నారు. ఇప్పటి వరకు చేయలేదు. అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధి కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తానన్నారు. వాటికి నిధులు కేటాయిస్తామని చెప్పి ఇంతవరకు ఇయ్యలేదు. ప్రతి జిల్లా కేంద్రంలో రూ. 50 కోట్ల వ్యయంతో ప్రొఫెసర్ జయశంకర్ ఐక్యతా భవనాలు నిర్మిస్తామని చెప్పి.. అందులో కన్వెన్షన్ హాల్, ప్రెస్ క్లబ్, స్టడీ సర్కిల్, లైబ్రరీ, క్యాంటీన్లు ఉంటాయని చెప్పారు. వాటిలో ఏ ఒక్క విషయంలో ముందడుగు పడలేదు. ఇక ఎడ్యుకేషన్ మినిస్టర్ కూడా ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డే ఉన్నారు. ప్రతి మండలానికి నవోదయ విద్యాలయం కట్టిస్తామని చెప్పిన రేవంత్... ఇప్పటివరకు ఒక్కటి కూడా నిర్మించలేకపోయారు. లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం ఉన్న బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తానని హామీ ఇచ్చారు. కానీ కాలేజీలు రీయింబర్స్‌మెంట్ రాక మూసేసుకునే పరిస్థితి వచ్చింది. గీత కార్మికులకు, చేనేత కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తానన్నారు. ఇచ్చిన దాఖలాల్లేవు. బీసీ కార్పొరేషన్లకు, ఫెడరేషన్లకు, ప్రతి సొసైటీకి ఎన్నికలు నిర్వహించి లక్షల రూపాయలు ఇస్తానన్నారు. ఈ హామీ ఏమైందీ? ముదిరాజులు, తెనుగు వంటి కులాలను బీసీ–ఏ లో చేర్చుతానని ప్రకటించారు. గంగపుత్రులకి చెరువులన్నీ అప్పగించి చేపలు పెంచుకునే వెసులుబాటు కల్పిస్తానన్నారు. వాటిలో ఏదీ అమలు చేయలేదు. 100 రోజుల్లోనే గొల్ల కుర్మలకు రెండో దశ గొర్రెల పంపిణీ చేస్తానన్నారు. అదీ చేయలేదు. కల్లుగీత కార్మికులకు ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి, తాటి చెట్లు, ఈత వనాలు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఏ ఒక్క ఊరిలో చేయలేదు.పద్మశాలీలకు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో (జగిత్యాల, నారాయణపేట, భువనగిరి) మెగా పవర్ లూమ్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తానన్నారు. ఇంతవరకు జరగలేదు. రజకులకైతే, పట్టణాల్లో ల్యాండ్రీ రూమ్స్ ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు ఇస్తానన్నారు. దోబీఘాట్ల ఆధునీకరణ కోసం ప్రతి జిల్లాకు రూ. 10 కోట్లు ఇస్తానన్నారు. ఆ హామీలో ఏదీ నెరవేర్చలేదు. వడ్రంగి, స్వర్ణకార, కమ్మరి, కుమ్మరి వంటి కులవృత్తుల వారికి 90 శాతం సబ్సిడీతో టూల్ కిట్లు ఇస్తానన్నారు. పట్టణాల్లో షాపుల ఏర్పాటు కోసం భూమి కేటాయిస్తానన్నారు. ఇవన్నీ కామారెడ్డి డిక్లరేషన్లో చెప్పిన హామీలే. ఏ హామీని కూడా నెరవేర్చలేదు. ఈ హామీల్లో ఒక్కదానినైనా అమలు చేయకుండా, అధికారంలో ఉండీ కూడా అమలు చేయలేక, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి భారతీయ జనతా పార్టీ మీద, కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ఉన్నారు. మీరు నిజంగా బీసీల పక్షాన ఉంటే, మీ ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ం ముందుగా ఈ హామీలన్నీ అమలు చేసిన తర్వాత బిజెపి గురించి మాట్లాడాలని హెచ్చరిస్తున్నాం. బీసీలను గంపగుత్తగా మోసం చేసి తరిమివేయాలన్న కుట్రకు పొన్నం ప్రభాకర్ గారు మద్దతు ఇస్తున్నారు. ఈ రాష్ట్రంలో తమ కులం తప్ప ఇంకేం పరిపాలించగల కులం కాదు. తమది ఆధిపత్య కులం, తమదే పాలించే కులం. మిగతావాళ్లంతా పాలితులే అని గతంలో రేవంత్ రెడ్డి బహిరంగంగా మాట్లాడిన వీడియోలు బయటకు వచ్చాయి. బీసీలు, ఇతర సామాజిక వర్గాలను తక్కువ చేసి మాట్లాడిన రేవంత్ రెడ్డి వంటి నాయకులు బిజెపి ని విమర్శించడం సిగ్గుచేటు. దిగ్విజయ్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 2002 జనవరి 12-13 తేదీలలో భోపాల్ డిక్లరేషన్ చేశారు. ఆదివాసీలు, దళితుల హక్కుల గురించి ఆ డిక్లరేషన్ లో చెప్పిన అంశాలన్నీ ఇప్పటి వరకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలోనైనా, మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలోనైనా, సోనియ గాంధీ నాయకత్వంలోనైనా అమలు చేశఆరా అంటే అదీ లేదు. భోపాల్ డిక్లరేషన్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్నవారిలో అప్పటి కాంగ్రెస్ మేధావుల్లో ఒకరైన కంచ ఐలయ్య కూడా ఉన్నారు. కంచ ఐలయ్య అర్బన్ నక్సలైట్. ఆయన హిందువుల పట్ల గాని, దేశం పట్ల గాని ఎప్పుడూ సానుకూలంగా లేరు. హిందూ సంప్రదాయాలపైనా, భారత దేశం పట్ల ఆయనకు గౌరవం లేదు. ఆయన మాటల్లో ఎప్పుడూ ద్వేషమే కనపడుతుంది. ఆయన విదేశీ సహాయాలతో నడిచే కొన్ని స్వచ్ఛంద సంస్థల సహకారంతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తున్నారు. అర్బన్ నక్సలిజం దిశగా ఆయన వ్యవహారం సాగుతోంది. ఈరోజు బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాహుల్ గాంధీ చెప్పడం, ఆయన కొత్తగా ఇచ్చిన నినాదం, అన్నీ చూస్తుంటే.. ఆర్బన్ నక్సలైట్లు రూపొందించిన సిద్ధాంతాలే దేశవ్యాప్తంగా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందనే అనుమానం కలుగుతోంది. మాతృభాష స్థానంలో ఇంగ్లీష్ భాషతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్న అభిప్రాయం.. దేశ సంస్కృతి, మూలాల్ని విచ్ఛిన్నం చేసే కుట్రలా అనిపిస్తోంది. భాషపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే, ఆయన డీఎన్ఏను స్వయంగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

ఫిరోజ్ ఖాన్ డీఎన్ఏ, ఇటలీ డీఎన్ఏ కలసి నేడు రాహుల్ గాంధీ డీఎన్ఏగా వికసించిందా? విదేశాల్లో భారతదేశ చరిత్రను వక్రీకరించే విధంగా మాట్లాడే వారు ఎప్పటికీ భారతదేశ డీఎన్ఏను కలిగి ఉండరని మేము భావిస్తున్నాం. బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ స్పష్టంగా డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ మాత్రం 10% మైనారిటీలను కలిపి, బీసీలకు 32% మాత్రమే ఇస్తూ మోసం చేయాలని చూస్తోంది. తెలంగాణను దేశానికి ఒక ల్యాబోరేటరీగా మార్చాలని రాహుల్ గాంధీ చెప్పడం అంటే %-% రేర్ మోడల్ పేరుతో ముస్లింలను బీసీలలో కలపాలని కుట్ర చేయడమే. ఇది రాజకీయ నాటకమే గాక, దేశ సమగ్రతను దెబ్బతీసే అంతర్జాతీయ కుట్రలో భాగంగా ఉంది. భారతదేశ చరిత్రను గమనిస్తే దేశానికి ధర్మానికి భారతీయతకు ఎక్కువ ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్. నెహ్రూ కుటుంబం, ఇందిరాగాంధీ, సోనియా, రాహుల్, ప్రియాంక వాద్రా లాంటి నాయకత్వం దేశానికి చేసిన ద్రోహాన్ని ప్రజలు మర్చిపోరు. ఔరంగజేబు, బాబర్, ఖిల్జీలకన్నా ఎక్కువ ద్రోహం ఈరోజు కాంగ్రెస్ పార్టీ చేస్తోంది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీ స్థాయిని తక్కువ చేస్తూ మాట్లాడటం మానుకోవాలి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారిని కించపర్చేలా మాట్లాడటం అనాగరికత. బిజెపి నాయకులను తిట్టడం ద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం దుర్మార్గం. దేశ సమగ్రత కోసం బిజెపి పనిచేస్తుంది. కాంగ్రెస్ నాయకులు మాత్రం నిర్లజ్జగా ఏది పడితే అది మాట్లాడవద్దని మరోసారి హెచ్చరిస్తున్నాం.

## సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

- ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం
- డిఎన్ఎ టెస్టుతో బట్టబయలైన మోసం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,జూలై26( వెలుతురు):

సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాగోతం బయటపడింది. భరత్ వీర్యంతో కాకుండా ఇతరుల వీర్యంతో ఓ స్త్రీకి గర్భం వచ్చేలా చేశారు.ఈ సెంటర్‌పై పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది.

బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు. ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా పెద్దఎత్తున వీర్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎంత మందికి ఇలా ట్రీ-ట్ మెంట్ ఇచ్చారు అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# గర్ల్‌ఫ్రెండ్‌తో గడపాలన్నదే కోరిక

కింగ్డమ్ విడుదల నేపథ్యంలో విజయ్ దేవరకొండ బిజీగా ఉన్నారు. తన గర్ల్‌ఫ్రెండ్ కోసం ఎక్కువ సమయం కేటాయించాలనుందన్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ తన ఆశలన్నీ 'కింగ్డమ్' పైనే పెట్టు-కున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో వరుస ప్రచారాల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటు న్నారు. మానవ సంబంధాలు ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనవి. గత రెండేళ్లలోనే నాకు వీటి విలువ తెలిసొచ్చింది. గత రెండు, మూడేళ్లుగా నేను జీవించిన విధానం నాకే నచ్చలేదు. కుటుంబంతో కలిసి సమయాన్ని గడపలేదు. అమ్మానాన్న, స్నేహితులు, గర్ల్‌ఫ్రెండ్ ఎవరికీ సమయాన్ని కేటాయించలేదు. ఈ విషయాన్ని నాకు నేనే ఒకరోజు గ్రహించాను. అప్పటినుంచి నా పద్ధతి మార్చుకున్నాను. ఇప్పుడు నా వాళ్ల కోసం సమయాన్ని వెచ్చిస్తున్నాను. వాళ్లందరితో కలిసి విలువైన -టైమ్‌ను ఆస్వాదిస్తున్నాను' అని తెలిపారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా విజయ్ చెప్పిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరంటూ మరోసారి చర్చ మొదలైంది. ఇక స్టార్ హీరోయిన్ రష్మిక, విజయ్ రిలేషన్‌లో ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇదే ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ తన డ్రెస్సింగ్ స్టైల్ గురించి ప్రస్తావించారు. తనకు సౌకర్యంగా ఉండే దుస్తులు వేసుకుంటానని అన్నారు. ఎలాంటి డ్రెస్ వేసుకున్నా దాన్ని ఎంజాయ్ చేస్తానని చెప్పారు. ఇక 'కింగ్డమ్' జులై 31న ప్రేక్షకుల ముందుకురానుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. సత్యదేవ్ కీలక పాత్ర పోషించారు. జులై 28న దీని ప్రీరిలీజ్ ఈవెంట్ జరగనుంది.






# కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కువగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ -ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. -ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.

# ఖైదీ-2 తరవాత తలైవాతో మరో మూవీ


## లోకేశ్ కనగరాజ్ మరో ప్రాజెక్ట్‌కు సిద్ధం



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు. కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.

# ముంబై థియేటర్ వద్ద అనూహ్య ఘటన

## నటుడు,నిర్మాత మాన్‌సింగ్‌పై నటి రుచి గుజ్జర్ చెప్పుతో దాడి



ముంబైలోని ఓ థియేటర్ వద్ద నటి రుచి గుజ్జర్.. బాలీవుడ్ యాక్టర్, ప్రొడ్యూసర్ మాన్ సింగ్‌ను చెప్పుతో కొట్టడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. బాలీవుడ్ యాక్టర్, నిర్మాత, దర్శకుడు మాన్ సింగ్ తాజాగా తెరకెక్కించిన చిత్రం 'సో లాంగ్ వ్యాలీ'. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా జూలై 25న ముంబైలోని సినీపోలిస్ థియేటర్ వద్ద మాన్ సింగ్ చిత్ర యూనిట్‌తో పాటు- హాజరయ్యారు. ఇదే సమయంలో అక్కడకు వచ్చిన హీరోయిన్ రుచి గుజ్జర్ ఆయనపై చెప్పుతో దాడి చేశారు. అంతటితో ఆగకుండా, 'తనకు మాన్ సింగ్ ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని' బహిరంగంగా ఆరోపించారు. రుచి గుజ్జర్ మాట్లాడుతూ.. మాన్ సింగ్ నాకు రూ.25 లక్షలు ఇవ్వాలి. చాలా రోజులుగా అడుగుతున్నా, నిర్లక్ష్యం చేస్తున్నారు. చివరికి ఇలా బహిరంగంగా ఎదుర్కొనాల్సి వచ్చింది అని చెప్పారు. చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చుని ఉన్నట్లు- చిత్రీకరించిన కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించి కాస్త హడావిడి చేసింది. ప్రస్తుతం. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే గతంలో మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా హడావిడి చేసినట్లు- తెలుస్తోంది. మాన్ సింగ్ పై దాడి చేసే సమయంలో నిర్మాత కరణ్ ఆయనకు మద్దతుగా నిలిచారు. అక్కడే ఉన్న మూవీ టీం సభ్యులు రుచిని అడ్డగించి అక్కడి నుంచి తీసుకెళ్లారు. రుచి గుజ్జర్ ప్రముఖ మోడల్, యాక్ట్రెస్. మ్యూజిక్ వీడియోలు, వెబ్ కంటెంట్ ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు. 2023లో మిస్ హర్యానా -టైటిల్ గెలుచుకున్నారు. ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రధాని మోదీ ఫోటోతో కూడిన నెక్లెస్ ధరించి అంతర్జాతీయంగా వార్తల్లో నిలిచారు. ఇప్పుడు నిర్మాతపై చెప్పుతో దాడి చేసి మళ్లీ వివాదాల్లోకి వచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. యాక్టర్స్, క్రిటిక్స్, ప్రేక్షకులు ఈ ఘటనపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రుచి చేసిన పనిని కొంతమంది సపోర్ట్ చేస్తున్నా, మరికొంతమంది ఈ విధానాన్ని తప్పుబడుతున్నారు.

# పవన్ సార్ నన్ను నమ్మారు

## నటి శృతిహాజన్ ఆసక్తికర కామెంట్స్


టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబంధం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హిందీ, ఇంగ్లీష్ ఇండస్ట్రీలలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ-మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే



అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణమైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ-మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటు-డు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.

# ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు

## ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్




గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటు-న్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీ-ం రెడీగా ఉన్నట్టు- ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీ-ం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ -టె-యిల్ లుక్‌లోకి మారిపోయి అందరిలో జోష్ నింపుతున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోండగా.. జక్కన్న టీం నుంచి క్లారిటీ-రావాల్సి ఉంది.

# భార్య పెట్టిన కండిషన్ ను ఇప్పటికీ పాటిస్తున్నాను

## - మురళీమోహన్!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో 2005లో వచ్చిన 'అతడు' చిత్రం ఎంత పెద్ద హిట్టో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమాను జయభేరి ఆర్ట్స్ బ్యానర్ పై ప్రముఖ నటుడు మురళీమోహన్ నిర్మించారు. ఇప్పుడు టాలీవుడ్ లో రీ రిలీజ్ ట్రెండ్ నడుస్తుండడంతో, అతడు మూవీని కూడా కొత్త హంగులతో మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఆగస్టు 9న అతడు రీ రిలీజ్ అవుతోంది.



ఈ నేపథ్యంలో, మురళీమోహన్ మీడియాతో మాట్లాడుతూ అనేక ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అతడు సినిమాలో మీరెందుకు నటించలేదని ఓ మీడియా ప్రతినిధి మురళీమోహన్ ను అడిగారు. అందుకాయన బదులిస్తూ, తన భార్య పెట్టిన కండిషన్ కారణంగానే తాను ఆ సినిమాలో నటించలేదని తెలిపారు. "అతడు సినిమాలో నాకు పాత్ర ఇవ్వలేదు. నేను సినీ పరిశ్రమలోకి రావాలనుకున్న తొలినాళ్లలో మా ఆవిడ ఓ కండిషన్ విధించింది. నేను ఎవరి వద్దకు వెళ్లి పాత్రను అడగకూడదు అని స్పష్టం చేసింది. కెరీర్ అంతా కూడా నా వద్దకు వచ్చిన పాత్రలనే చేస్తూ వచ్చాను. ఇప్పటికీ అదే రూల్ పాటిస్తున్నాను. అందుకే అతడు చిత్రంలో నేను కనిపించలేదు" అని మురళీమోహన్ వివరించారు. ఇక, మహేశ్ బాబు, త్రివిక్రమ్ ఓకే అంటే అతడు చిత్రానికి సీక్వెల్ తీస్తానని వెల్లడించారు. ఆ సినిమాను వాళ్లిద్దరితో తప్ప వేరే వాళ్లతో అయితే తీయనని స్పష్టం చేశారు.

# మైనర్ బాలిక హత్య కేసు

**- ముమ్మరంగా దర్యాప్తు :డిఐజి కోయ ప్రవీణ్**

**కడప,జూలై24( వెలుతురు):**
మైనర్ బాలిక హత్య కేసు విచారణ కొనసాగుతుందని డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. శనివారం కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. సెల్ టవర్ ఆధారంగా 350 మందిని గుర్తించామని తెలిపారు. అదే రోజు పక్కనే ఉన్న గ్రామంలో ఒక జాతర జరిగిందని చెప్పారు. రెండు సెల్ టవర్లు ఒకే ప్రాంతంలో ఉండడంతో ఆ ప్రాంతంలో ఉన్న 300 మందిని విచారించామని పేర్కొన్నారు. మిగిలిన 50 మందిని విచారించాల్సి ఉందన్నారు. దర్యాప్తులో వేగం పెంచుతామని తెలిపారు. పది రోజులుగా 10 మంది అధికారులు అదే కేసుపై సీరియస్‌గా దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. గండికోట ప్రాంతంలో మైనర్ పిల్లలకు గదులు ఇవ్వకుండా స్ట్రిక్ట్‌గా చెప్పామని పేర్కొన్నారు. టూరిస్ట్ ఔట్ పోస్ట్‌లో తనిఖీలు ప్రతిరోజు ఉంటాయని తెలిపారు. మైనర్లు ఒంటరిగా గండికోట ప్రాంతానికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. కుటు-ంబ సభ్యుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ సాగుతుందన్నారు. మైనర్ బాలిక కేస్ దర్యాప్తు దశలో ఏమీ చెప్పలేమని తెలిపారు.

# బీహార్‌లో మరో దారుణ ఘటన

**- అంబులెన్స్‌లో నిస్సహాయ యువతిపై అత్యాచారం**




**పాట్నా,జూలై24( వెలుతురు):**
అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో మరో దారుణం వెలుగు చూసింది. ఈ మధ్య వరుస హత్యలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. తాజాగా అంబులెన్స్‌లో ఓ యువతిపై ఇద్దరు సామూహిక అత్యాచారానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. బీహార్‌లోని బోధ్‌గయ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జూలై 24న బీఎంపీ-3 పరేడ్ గ్రౌండ్‌లో హోంగార్డు నియామకాలు జరిగాయి.. రేసులో పాల్గొన్న ఒక యువతి స్పృహ కోల్పోయింది. అక్కడే ఉన్న అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే ఇదే అదునుగా భావించిన అంబులెన్స్ డ్రైవర్, టెక్నీషియన్.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే జరిగిన ఘోరాన్ని బాధితురాలు పోలీసులకు తెలిపింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు విఆరణ చేపట్టారు.

# భూ ఉపరితలంలో జార్ఖండ్ వద్ద వాయుగుండం

**- ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలకు భారీ వర్ష సూచన**


**అమరావతి,జూలై26( వెలుతురు):**
ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగ్లాదేశ్- పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యన ఏర్పడిన వాయుగుండం భూ ఉపరితలంలోకి ప్రవేశించింది. ఇది ప్రస్తుతం ఝూర్ఖండ్ ప్రాంతంపై కేంద్రీకృత మయ్యింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం .... ఈ వాయుగుండం మరికొద్ది గంటలపాటు- ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3 వ నెంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, వచ్చే వారం బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. దీని వల్ల రానున్న వారం కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అధికారుల సూచనలను పాటించాలి, తీరప్రాంతాల వారు అలర్టుగా ఉండాలని ఐఎండీ తెలిపింది.

# బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**- జర్నలిస్టుల పెన్షన్ 15వేలకు పెంపు**

**పాట్నా,జూలై26( వెలుతురు):**
అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.6,000 నెలసరి పెన్షన్‌ను రూ.15,000కు పెంచుతున్నట్టు సిఎం నితీశ్ కుమార్ ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 నెలవారీ పెన్షన్‌ను రూ.10,000కు పెంచినట్టు- తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ.400 నుంచి రూ.1,100కు పెంచినట్టు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. అయితే జూలై బిల్లు నుంచే వినియోగదారులు లబ్ధి పొందుతారని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కోటి ప్రభుత్వ ఉద్యాగాలు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం ఇటీ-వల ప్రకటించారు

# భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం



**భద్రాచలం,జూలై26( వెలుతురు):**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరిలో క్రమంగా నీటిమట్టం పెరుగుతున్నది. శనివారం 11 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 34.4 అడుగులకు చేరింది. దీంతో స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద మెట్లు- వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు. వరద ఉధృతి నేపథ్యంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీచేశారు. కాగా, దుమ్ముగూడం మండలం పర్ణశాల వద్ద పర్యాటక ప్రదేశం నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగిపోయింది. దీంతో పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ఈ నేపథ్యంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి అనిత

**తిరుమల,జూలై26( వెలుతురు):**
తిరుమల వేంకటేశ్వరుడిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఎపి హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత , సినీనటి నిరోషా, ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ శిలాయ్ జాకి, ప్రభుత్వ విప్ శ్రీధర్‌లు కుటు-ంబ సభ్యులతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.



# మహిళల స్వావలంబన లక్ష్యంగా కృషి

**- ఆర్థికంగా వారిని బోపేతం చేసేందుకు చర్యలు**

**- తృప్తి క్యాంటీన్‌ను ప్రారంభంలో ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్**

**విజయవాడ,జూలై26( వెలుతురు):**
రాష్ట్రంలోని పేద మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. శనివారం వన్ టౌన్ పంజా సెంటర్ లో తృప్తి క్యాంటీన్ ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎమ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు తృప్తి క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 750 క్యాంటీ-న్లను ప్రారంభించనున్నామన్నారు. ఇప్పటికే నెల్లూరులో తృప్తి క్యాంటీ-న్లను ఏర్పాటు- చేస్తే అది దిగ్విజయంగా రోజుకు రూ. 10,000-15,000 వరకు ఆదాయం డ్వాక్రా మహిళలకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 వేల మంది మెప్మా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మాకు లక్ష్యాన్ని ఇచ్చారని అందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డ్వాక్రా మహిళలకు తృప్తి క్యాంటీ-న్ల నిర్వహణ బాధ్యతను అందిస్తున్నామన్నారు. నెల్లూరులో తొలి క్యాంటీ-న్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. తక్కువ ధరలకే ప్రజలకు భోజనం అందించడంతో పాటు- మహిళలకు ఉపాధి కల్పించడమే ఈ క్యాంటీ-న్ల ముఖ్య ఉద్దేశమన్నారు. పట్టణ ప్రాంతాల్లో 28 లక్షల డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా చేయూతను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల రూ. 10 లక్షలు కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేస్తూ, డ్వాక్రా మహిళల జీవనోపాధులు పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరలకే ప్రజలకు ఆహారం అందించే లక్ష్యంతో తృప్తి క్యాంటీ-న్లు ప్రారంభించామన్నారు. నగరంలో మరికొన్ని చోట్ల కూడా అన్న క్యాంటీ-న్ల మాదిరిగా తృప్తి క్యాంటీ-న్లను ఏర్పాటు- చేసి డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. జీఎస్టీ తో కలుపుకుని ప్రాజెక్ట్ వ్యయం రూ. 14,51,400 అవుతుందన్నారు. ఇందులో 75శాతం డ్వాక్రా మహిళలు, 25శాతం సారాస్ ఏజెన్సీ లోన్ ద్వారా సమకూర్చుతారన్నారు. ఆదాయం కూడా అదేవిధంగా పొందుతారన్నారు. నలుగురు మహిళా సభ్యులను ఒక యూనిట్‌గా ఏర్పాటు- చేసి క్యాంటీన్లను అప్పగిస్తారన్నారు. క్యాంటీన్ నిర్వహణ కోసం



కంటెయినర్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పరోక్షంగా మరికొందరికి కూడా ఉపాధి లభిస్తుందన్నారు. వంట చేయడం, నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ అందిస్తామన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఆహారాన్ని తనిఖీ చేసి సూచనలు ఇస్తారన్నారు.. వినియోగదారుల అభిప్రాయాలను తెలుసుకొని క్యాంటీ-న్లను సమర్థవంతంగా నడిపిస్తారన్నారు. కష్టమర్లకు సంతృప్తి కలిగేలా ఆహారాన్ని అందిస్తారన్నారు. ఈ క్యాంటీ-న్లను ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు- చేస్తారన్నారు. సారా ప్రాజెక్ట్ మేనేజింగ్ పార్టనర్ జే. సాయినాధ్ వీటి నిర్వహణా బాధ్యతలు చూస్తారన్నారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక ఉద్యోగి ఉండాలనే ముఖ్యమంత్రి కార్యాచరణకు అనుగుణంగా తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. 30,000 మంది డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఫుడ్ సెక్టార్ లో మహిళలకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. తృప్తి క్యాంటీ-న్ల ప్రారంభంతో డ్వాక్రా మహిళలు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నారన్నారని, వారు మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎమ్ మాట్లాడుతూ నగరంలో 11 అన్న క్యాంటీ-న్లు నడుస్తున్నాయని, వీటికి అనుగుణంగా డ్వాక్రా మహిళలతో నేడు తృప్తి క్యాంటీ-న్లు ప్రారంభించామన్నారు. ఈ క్యాంటీ-న్లలో రకరకాల ఫుడ్ ఐటమ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీటిని తీసుకొస్తున్నమన్నారు. నగరంలో ఇంకా రెండు తృప్తి క్యాంటీన్లు రాబోతున్నాయ న్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అందించిన రూ. 10,88,550 లోన్ చెక్ ను డ్వాక్రా మహిళలకు అందించారు. కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు రీజినల్ మేనేజర్ హర్జిత్ సింగ్, డ్వాక్రా మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మణిపూర్‌లో భద్రతా బలగాల దాడులు

**- పలు ప్రాంతాల్లో భారీగా ఆయుధాలు స్వాధీనం**

**ఇంఫాల్,జూలై26( వెలుతురు):**
మణిపూర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. ఆ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న హింసను అడ్డుకుని, శాంతిభద్రతలను పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాష్ట్రంలోని 5 లోయ ప్రాంత జిల్లాల్లో నిర్వహించిన ఆపరేషన్లలో భారత ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ నిర్వహించినట్లు- ఐజీ కబీబ్ తెలిపారు. మణిపూర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ, తౌబాల్, కాక్చింగ్, బిష్ణుపూర్ జిల్లాల్లో సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. 90 గన్స్, 728 రౌండ్ల మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలలో మూడు ఆఔ సిరీస్ రైఫిల్స్, ఒక16 రైఫిల్, ఒక ఒకాఆ÷ూ లైట్ మెషిన్ గన్, ఐదు ఒకాఆ÷ూ రైఫిల్స్, నాలుగు సెల్ఫ్-లోడింగ్ రైఫిల్స్ (÷ూరలు) రైఫిల్, .303 క్యాలిబర్ నాలుగు రైఫిల్స్, ఏడు పిస్టల్స్ ఉన్నాయి. 20 కార్బైన్‌లు, ఎనిమిది రైఫిల్స్, 20 సింగిల్-బోర్ యాక్షన్ గన్‌లు, మూడు యాంటీ--రియోట్ గన్‌లు, ఒక లాథోడ్ గన్, మూడు డబుల్-బ్యారెల్ గన్‌లు, ఆరు బోల్ట్ యాక్షన్ గన్‌లు, మూడు రెండు అంగుళాల మోర్టార్‌లు, స్థానికంగా తయారు చేసిన పైప్ గన్ ఉన్నాయి. ఇవే కాకుండా గ్రెనేడ్స్, మోర్టార్ షెల్స్, ఐఈడీలు, ట్యూబ్ లాంచర్లు, మ్యాగజైన్స్, వైర్‌లెస్ హ్యాండ్ సెట్స్ ఉన్నాయి.

# లిక్కర్ కేసులో అవినీతిపరులకు శిక్ష తప్పదు

**- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**అంబేద్కర్ కోనసీమ,జూలై26( వెలుతురు):**
ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదని ఏపీ రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. తప్పుచేసి తప్పించుకుందామంటే కుదరదని అన్నారు. గత పాలకులు మద్యంలో రూ.4 వేల కోట్లు- అవినీతి చేసి జైలుపాలయ్యారని ఎద్దేవా చేశారు. మద్యం కేసులో నిజాలు బయటకు వస్తున్నాయని, వైకాపా నేతల బండారం బయటపడుతోందన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయా గ్రామాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా హయాంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన కేసులపై విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారు.

# నకిలీ సర్టిఫికెట్ల ముఠ పట్టివేత

**హైదరాబాద్,జూలై26( వెలుతురు):**
నగరంలో నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని శంషాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు కేపీహెచ్‌బీలోని శ్రీ వ్యాస కన్సల్టెన్సీ పేరుతో నకిలీ బీకాం , బీటెక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఆకాసపు హరీష్ , మావూరి మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరికి విజయవాడకు చెందిన మోహన్ అనే వ్యక్తి సహాయం చేసినట్లు- పోలీసులు వివరించారు. సర్టిఫికెట్ల కోసం డబ్బులు వసూలు చేసి, అసలు ధ్రువపత్రాల్లేకుండానే 46 మందికి నకిలీ సర్టిఫికెట్లు-, 24 మంది వీటి ద్వారా విదేశాలకు ప్రయాణం చేశారని పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 2 మొబైల్ ఫోన్లు, ఒక డెస్క్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా విదేశీ వీసాలు పొందిన అభ్యర్థుల కోసం వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం నిందితులను కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

**- 6 వేల కోట్లతో ప్రధాని మోడీ దృష్టికి ప్రతిపాదనలు**

**- ఎంపీ వల్లభనేని బాలసౌరి బాలశౌరి వెల్లడి**

**మచిలీపట్నం,జూలై26( వెలుతురు):**
బందరు పార్లమెంటు పరిధిలో రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఢిల్లీ స్థాయిలో కృషి చేస్తున్నామని ఎంపీ వల్లభనేని బాలసౌరి అన్నారు. ప్రజల త్రాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి 6 వేల కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వెల్లడించారు. మండలంలోని అంగులూరు గ్రామంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.32 లక్షల ఎన్ హెచ్ పి సి సంస్థ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ- హాల్ ను ఎమ్మెల్యే రాముతో కలిసి, ఎంపీ బాలసౌరి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ బాలసౌరి మీడియాతో మాట్లాడారు.. పార్లమెంటు- పరిధిలోని రోడ్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దఅష్టి పెట్టినట్లు- తెలిపారు. ముఖ్యంగా కృష్ణానదికి ఆనుకొని ఉన్న ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రజాప్రతినిధులందరం ఉమ్మడిగా కఅషి చేస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూరల్ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో 6వేల కోట్లతో వాటర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనాల రూపొందించామని, ఈ ప్రాజెక్టును ప్రధాని మోడీ దఅష్టికి తీసుకెళ్లగా ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు- ఎంపీ బాలసౌరి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాల భాగస్వామ్యం, కేంద్ర సంస్థల సహకారంతో ఈ మెగా ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు- పరిధిలోని రోడ్ల సమస్యలను సీఎం చంద్రబాబు,డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు- పేర్కొన్నారు. రాబోవు రెండేళ్లలో అన్ని రహదారులతో పాటు-గా, రైతులకు ఉపయోగపడేలా డొంక రోడ్లను కూడా అభివఅద్ధి చేసేందుకు ప్రతిపాదనల రూపొందించినట్లు- ఆయన చెప్పారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు రైల్వే సమస్యలపై త్వరలో అధికారులతో సమావేశం నిర్వహించి... పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని కారణాలతో ఆగిన మచిలీపట్నం తిరుపతి -ట్రైన్ త్వరలో తిరిగి ప్రారంభం అవుతుందని ఎంపీ బాలసౌరి వెల్లడించారు. 18 కోట్ల నిధులతో గుడివాడ మెయిన్ రోడ్డు అభివఅద్ధి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, బైపాస్ రోడ్డు సమస్యను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దఅష్టికి తీసుకెళ్లానని ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ సోదరుడు ఎంపీ బాలసౌరి సహకారంతో రానున్న రోజుల్లో గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిస్కఅతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటు-న్నట్లు- పేర్కొన్నారు. గుడివాడ అభివఅద్ధికి సహకరిస్తున్న ఎంపీ బాలసౌరికు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు రోజుల్లో గుడివాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము తెలిపారు. గ్రామ పర్యటనలో పాల్గన్న ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము వెంట పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొనగా.... వీధి వీధినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని స్వర్గీయ భారతరత్న అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com